శ్రీః



శ్రీరామస్తవరాజము.




పద్య[illegible]

ఇది

మంగు వేంకటరంగనాథరావువలన

ముద్రించి ప్రకటింపబడియె.





మొదటికూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

1914

శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల.

వెల 0—6—0

శ్రీరామజయము.

శ్రీరామస్తవరాజము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీకల్యాణసదాశివేశ్వరక సద్బ్రహ్మవిజ్ఞానస్వ
రూపాకాశాకృతిమీరునట్టి పరమాత్మైక్యానుసంధానుభా
గాకారోన్నతయోగివర్యగురువాక్యాత్మప్రబోధోజ్జ్వల
శ్రీకాంతాప్రియుఁడై ననిన్ను మదిలోసేవింతునశ్రాంతమున్.

శా॥ శ్రీరామా రఘునందనా రఘుపతీ సీతామనోనాయకా! కారుణ్యాభయదానహస్తవరదా కాకుత్స్థవంశోద్భవా। దారిద్ర్యాంధతమిస్రతాపహరణా తత్త్వాబ్ధిచంద్రోదయా। నానామదిలోవసించి కృపతో రక్షించరా మ్రొక్కెదన్॥ ఉ॥ పెద్దలసేవ జేసినను బెంపకుగాక వృథాభిమానులై। గద్దియసుద్దులందగిలి కానక మూఢులు కొందరుర్విలో, పొద్దులుపుత్తురట్ల చెడిపోవక సామినిభక్తిఁ గొల్చినన్। దద్దయుఁ మోక్షమబ్బుగద దాశరధీ[illegible] కాత్మజాధిపా॥ చ॥ కరములు మోడ్చెదన్ హరికి గాళికి మ్రొక్కెద గూర్మితోడుతన్। గురునకు వందనం బెపుడు గోరిక జేసెద గావ్యలక్ష్మిరం। తరముదలంచెదన్నలువదామరసాక్షినుతించెదన్మదిన్। సరసకవిత్వబోధలు వెసంగలిగించుటకున్ముదంబునన్॥ గీ॥ మూడుమూర్తులమతిముగ్గురిల్లాండ్రను। బ్రస్తుతింతు బరమభాగవతుల। నుతులజేసి పెక్కుగతుల వాల్మీకాది। కవులదలచి తెనుగుకవులదలతు॥ వ॥ అని యిష్టదేవతాప్రార్థనంబును బరమభాగవత కీర్తనంబును వాల్మీకాదిసత్కవిస్తోత్రంబునుం జేసి సర్వజనంబులకుం

శ్రీరామస్తవరాజము.

బ్రియుంబాపట్ల మద్గురుండైన ఘనుకొండ తిమ్మయాచార్యులు శ్రీరామస్తవరాజంబను మంత్రరాజంబు దెనుగుసేయంబూని యేమువ్యాఖ్యాంబున సకలవేదాంత సిద్ధాంతసారసంగ్రహంబైనతత్త్వార్థదర్పణంబుల తత్త్వచంద్రోదయంబను ద్విపదకావ్యంబు రచియించియాతత్త్వచంద్రోదయంబునకు జానకీనాథునాథుంగాని యోగించిసంతసిల్లి తినిప్పుడీమంత్రరాజంబైన శ్రీరామస్తవరాజంబను నీప్రబంధనాయకరత్నంబునకు సర్వలోకనాథుండైన శ్రీరుక్మిణీనాథునాథుంగాని యోగించి సద్గురుధ్యానంబును బరబ్రహ్మోపానుసంధానంబుజేసి కృతకృత్యుండనగుమద్వంశక్రమంబెట్టిదనిన ॥ సీ॥ శ్రీకరంబైనట్టి కృష్ణానదీదక్షిణాదియానాంధ్రరాజ్యంబునందు । నొప్పునకొప్పరాపురరాజధానికి భోజుడౌమమ్మడిరాజమంత్రి । సుభగుడాపస్తంభసూత్రియజుర్వేది శాండిల్యగోత్రిజాతుడగుసుకవిను । దనయుండు పెద్దనాతనిసతిజువ్వాంబ వారికిగంగన్నవరిసుతుండు । వానికిల్లాలుసర్వాంబవారలకును । ఘనుడుకృష్ణయప్రభుడనగలిగియతడు । పేర్మిదుర్భ్యానారాడుబిడ్డయైన । రఘుపతమ్మనుబెండ్లియైరమణమించె ॥ క॥ ఏమగువలుసరిసాటియె । భూమిపతివ్రతలలోన బుధసభలందున్ । నేమానుగీతికెక్కిన । యామమ్మడిరాజకృష్ణయరఘుపతమకున్ ॥ క॥ ఆమిధునమునకుమువ్వుర । మేముదయించితిమియందుమేటగువాడన్ । రామునిభక్తుడమల్లన । నామాఖ్యాతుండసజ్జనప్రియరతుండన్ ॥ క॥ గురుబోధామృతతుల్యుడ । గురుతరతత్త్వోపదేశకోవిదగురుడన్ । గురుసేవావ్రతచర్యుడ । గురుతరవేదాంతరాగసుసుకవివరుడన్ ॥ క॥ కొలిచినదిరామచంద్రుని । దలచినదిపరస్వరూపధ్యానముసేయ । న్వలచినదిముక్తిలలనను । నిలిచినదిపురాకృతంబునిజమనితెలుపన్ ॥ క॥ పలికినదివేదతుల్యము । చిలకనదికృపారసంబు శ్రితజనులందున్ । గులికినదియోగచర్యలు । నలికినయదిమాయవిద్యయహితులుబెదరన్ ॥ శా॥ శ్రీశైలేశువరప్రసాదమునదత్సిద్ధాంతనామంబులన్ । ఆసేతేశునివాక్యమానభయమున్నధ్యాత్మతత్త్వంబును । ద్వైతంబొప్పగనారదుండు దయసందేహంబులన్బాపుటే । యీశాయాగ

దేవ నేనిజము యోగీశార్థిచందోప్రియా ।

వ॥ అట్లుగావున ॥

క॥ ఆరోగ్యభాగ్యము సగర । నారాయణునిం బ్రబంధనామక మనిశగా । శ్రీరామస్తవరాజము । ధారుణి వెలయంగ జెప్పెదను నేర్పరికిన్ ॥

వ॥ ఆదిసూత ప్రణీతంబును వ్యాసధర్మజసంవాదంబును నారదప్రోక్తంబును గుటంజేసి యాదియు నొక యీశ్వరారాధన విశేషంబగుటనే జేసెద ॥

షష్ఠ్యంతములు.

క॥ సర్వశరీర విహారికి । సర్వాలంకార భోగ సౌభాగ్యునకు । సర్వగుణాతీతునకును । నిర్వాణ కైవారికి ముక్తినాథునకున్ ॥ క॥ సజ్జన సజ్జన వికల్పిత । దుర్జన సంసార దోష దూషిత వాంఛా । నిర్జిత యోగీంద్ర విశేషార్జిత వస్తువునకు బరమానందునకున్ ॥ క॥ నిత్యనిరంజన నిరుపమ । సత్యాత్మ మోదవిభవ సామ్రాజ్యునకున్ । అత్యంత భక్త హృదయ । ప్రత్యక్షునకును మహానుభావాఢ్యునకున్ ॥ క॥ గోపాల వేషధారికి । గోపీజన పూర్వభాగ్య ఘోషాశ్రయునకున్ । గోపస్త్రీ వేష్టితునకు । గోపక్రీడా వినోద గోపాలునకున్ ॥

క॥ శుక్తి రజత ప్రపంచము యుక్తిన్ । మిథ్యాభిమాన యోజన పరుడా ॥ భక్త పరాధీనునకును । భక్తునకును సర్వశక్తి మూర్ధన్యునకున్ ॥ క॥ బిందుకళాతీతునకును । యిందుకళాధర నుతునకు పేంద్రాఖ్యునకు । స్వందిత సుత్రామునకును । యిందీవర నేత్రునకు మునీశ్వర పతికిన్ ॥ క॥ నీకుం బ్రబంధరత్నము । గైకానుక సేసెదు కారుణ్యమునన్ । లోకంబులందు వెలసెద । జేకొనుమా కేందుపద శ్రీకృష్ణహరీ ॥ వ॥ నిత్యమంగళ పరంపరాభివృద్ధిగా నా విన్నపంబు సేయంబూనిన శ్రీరామస్తవరాజంబను మహాప్రబంధంబునకు గథా ప్రారంభం బెట్టిదనిన నైమిశారణ్య వాసులైన శౌనకాదిమహామునీశ్వరు లొకానొకనాడు రేపకడ లేచి సంధ్యాధ్యనుష్ఠాన కృత్యంబులు దీర్చి సూతుని చేత సర్వపురాణేతి హాసంబులు వినుచు శ్రీ

నామ స్తవరాజ శ్రవణోత్సుకులై ॥ క ॥ శ్రీరామ స్తవరాజము । పారా
యణమెవడు సేయు బ్రతిదినమును శ్రీ । కారంగురి చేవాడే । నారాయ
ణ పదమునొందు నమ్ముము ధాత్రిన్ ॥ క ॥ శ్రీరామస్తవరాజక । థారం
భంబిట్లు శౌనకాదులు సూతుం । జేనుతించి మహాత్మా । తారక నామం
బు మాకు దయ సేయగదే ॥ వ ॥ అనినమ్మునులకు వ్యాసశిష్యుండగు సూతుం
డిట్లనియె ॥

కథాప్రారంభము.

సీ॥ సర్వవేదార్థవిజ్ఞాన సత్యవతీసుతుండు సౌవ్యాసుని పాండవాగ్రి ।
జుంపుపూజలు చేసి సుముఖుడౌ భగవంతుడవు మహాయోగీశుడవును శాస్త్ర ।
గురుడవు తత్త్వంబు పరజనంబును ముక్తి సాధన ధ్యానంబు జాడ లెప్ప । మెట్టి
వియెఱింగింపు డీరనరాజులో వినుమహాభాగ యొగనిన తెల్వి । యద్విపరమగు
నాతిత మెన్న నద్ది । జ్యోతియమలంబు శివమ ద్వైతి గాగ । బరమనిత్యం
బు గైవల్యపదము తోవ । యిదియె శ్రీరామ యనుజపంబింత మహిమ
క॥ శ్రీరామజపోత్కర్షణ । తారకమనుబ్రహ్మసంజ్ఞ దానిపఠించే । వా
రేదోషము నొందరు । యీరీతిన్ని వేదవేత్త లెఱుగుదు రెఱుకన్ ॥ గీ॥ ప్రా
జ్ఞులెవ్వారు శ్రీరామ రామరామ । యనుచు సతతంబు బఠియింతు రట్టివారు ।
భుక్తి ముక్తుల రెంటిని బొందువార । లిందుకై సంశయింపగ నేలనఘ ॥
మ॥ మహిమన్ స్తవరాజమున్ బలికె నాత్మజ్ఞాని యానారదుం । డు హరి
ధ్యానపురస్సరంబుగ నుట న్నారూరనే జెప్పెదన్ । బహుసంపత్కరముం
దరిద్రహతమున్ బ్రహ్మైక్యసాధ్యంబునున్ సహజంబౌ వినుమన్య దుఃఖ
ములసంచారంబులన్ బాపు చున్ ॥ సీ ॥ శ్రీరామకృష్ణుల సేవించి తద్ధ్యాన
భావంబు లెఱింగింతు సావధాన । ముగ వినుసాకేత నగరంబు లోపల రత్నమం
టపమతిరమ్యముగను । దానిమధ్యంబున దలపోయ సురభూజమమ్మూలర
త్నసింహాసనంబు । దన్మధ్యమున నష్టదళపద్మముండును మాణిక్యముల చే
తమలసిదాని । నట్టనడుమను రాముడున్నట్టి దలపు । కోటిసూర్యప్రకాశ
మైకొమరుమిగుల । నిందనీలసమప్రభలీను వాని । దండ్రితొడమీద గూ

ర్చుంచుదాలివాని ॥ సీ॥ అత్యంతకోమలంబైనయంగమువాని విమలవిశా
లనేత్రములవాని । భానుకోటిప్రభాభాసితుండగువాని రంజిల్లుపీతాంబ
రంబువాని । మాణిక్యకుండలమంజీరములవాని గంకణకటిసూత్రగణన
వాని । హారకిరీటకేయూరముల్గలవాని గరమొప్పువిభుజముల్గలుగువాని
చిన్నవానినిలేనవ్వులున్నవాని । జదువుచుండెడియోగశాస్త్రములవాని।
రాముడనుపేరుగలిగినరాచవాని । నట్లుదలపుముయోగీశుడైనవాని ॥
గీ॥ కిన్నరామరగంధర్వకింపురుషులు । నారదాదిమునీంద్రులుజేరికొలు
వ ॥ భరతలక్ష్మణశత్రుఘ్నపరివృతుండు । నే మహాత్మునిసంతతంబు నా
త్మదలపు ॥ గీ॥ వరవసిష్ఠగాధేయాదిపరమఋషులు । జ్ఞానులైనట్టిసనకా
దమానినరులు । సేవలొనరింపరక్షకుండశ్రేష్ఠుడైన । రామచంద్రుని ద
లఫుము రాజవర్య ॥ క॥ చక్కనిసంబసందము । నిక్కనిమైవిల్లుబట్టినె
రజాణతబెం । పెక్కుపరంజ్యోతినిశుభ । పెక్కువయూగొనలేయునిటు
లదలపుమా ॥ క॥ ఆనారదమునివర్యుడు ।నానాలోకోపకారనటనలకొఱ
కై । మానసమేపొంగగవిను । ధ్యానించెను రామచంద్రుసద్భుతపరు
డై ॥ గీ॥ పరమునేకంబునిత్యంబు నెఱుకసుఖము । నైనదెట్టిదియాలో
కమందునట్టి । నిండిపండినరూపంబునేదలంతు । ననుచుజింతింపుచుండె
నావ్యాసమౌని॥ క॥ విజ్ఞానహేతుభూమిని । ప్రజ్ఞానునివిమలనేత్రుభద్ర
చరిత్రున్ । సుజ్ఞానదివ్యరూపుని । తజ్జ్ఞునిశ్రీరామచంద్రుదలపుదునా
త్మన్ ॥ క॥ కుదురుగుఱిలేనివానిని । చదువులగునగునలవానినడిసన్న
యునై । కుదువలకొదవనివానిని । మొదలొగనెరాచవానినేలినవానిన్ ॥
వ॥ అనుచు జింతింపుచు వ్యాసుండు నారదవాక్యంబుగానిట్లనియె ॥ సీ॥
నారాయణునిజగన్నాథునవీశ్వరురాజేంద్రువిశ్వేశురామభద్రు । జానకీ
వల్లభస్వామిత్రిపూర్వజుశంకరునాదిత్యుజామదగ్న్య । శాంతునిసత్యు
సౌజన్యునిగురుమూర్తిన్ గరుడవాహనువిష్ణుగమలనాభు । దానసకామదు
దశరథవరపుత్రుగారుణ్యనానందుగొనలేయు।జిన్మయానందవిగ్రహుశేష
మూర్తి । మత్స్యకూర్మవరాహాదిమత్స్యరూపు । వాసుదేవునిసవ్యయు
వరదుహరిని । నాత్మలోపలఁజింతింతుననుదినంబు ॥ సీ॥ కన్నవాడు రాఁగనునో

న్నవాడ రాచిన్నారిపొన్నారిచిట్టిరార। నాకూర్మిపట్టి రానాకుమారక రార
యన్న రా రాముద్దుచిన్నె రార। అయ్యరారా నల్లనయ్య రారా యిపుడునాపు
ణ్యాంకపాకసటన రార। నాచక్కనయ్య రానాతోడ మునీశ రాయన్నచ్చికొంత
రామయ్య రార। అన్నయిందులన తు రేయనుచు బిలుచు। తల్లికుల్లాసము గ
నల్లిబిల్లిగొనుచు । కాళ్ల నందెలు ఘలుఘల్లుఘల్లుమనగ । మురువుజూ
చెడు కౌసల్యముద్దుదలతు ॥ క ॥ తనవులనిన్ను గంటిని । యెనబాయగ
జాలరార దామిటికిరక్షక పొడకట్టవింతపడెనని । నొడివెడుగౌసల్యనో
చునోముదలంతున్ ॥ మ ॥ అనుమగ రాముని జానకీసహితుగానా సంద
పట్టాభిషే । చనుగానిత్యునిగాను పావనునిగాసత్య ప్రశస్తాంతుగా।
ఘనవేదాంతవిదేకి గాపిజయుగా గొనగ్యగా రాజువ । ట్టినిగాసౌమ్యకటా
క్ష వీక్షునిగాడెందంబు నన్నిల్పుచున్ ॥ గీ ॥ భరతలక్ష్మణ శత్రుఘ్నప
వనపుత్ర । భానుజవిభీషణా ద్రిశభటులుగొలువ । సర్వయోగీంద్ర పా
దసంశ్రయుడు నగుచు । జానకీయుక్తుడగు రామచంద్రుదలచి ॥ మఱియు
ను ॥ సీ ॥ అనిరుద్ధగతిగియ్యనని గుద్ధమతిజేరియని రుద్ధనాగస్వులై యు
లరువాడు । బిందుకళాంతనా దేందుకళాంతసంవి ద్రూపమున విజ్ఞప్తిగు
వాడు । నిర్బంధనిర్భేద నిర్భిన్నతత్వోప దేశికుజూపనోపువాడు । సల
ఘుపదస్ఫూర్తినలఘు లఘుత్వులైయలరువాడు । నుభయకన్యాస మే
తులైయుండువాడు । నవధిగలుగంగ లేకుండునవధివాడు । గ్రాహ్యాప
ట్టాభిరామున్వై రాముకొలువ । వెలుగువెలుగంగ వెలుగులో వెలుగువా
డు ॥ సీ ॥ స్థానత్రయంబుల సంగత్రయంబుల బంధత్రయంబుల బారదోలి।
జీవత్రయంబుల చిత్త్రయంబుల బింబత్రయంబుల డింపుపరచి । దైవ
త్రయంబుల దాపత్రయంబుల నీషణాత్రయముల దోషముడిపి । కర్మత్ర
యంబుల కారణత్రయముల వాసనాత్రయముల వడినిద్రోచి । యందు
పరమాత్మగను వారలుర్వులోన । బాహ్యసంసార మెల్లను బయలుజేసి ।
ముక్తికాంతను మదిలోన ముద్దుగొనుడు । రనుచు శిష్యుల బోధించినట్టి
వారు ॥ క ॥ మాయయనుజోడు దొడుగక గాయంబను రథము నెక్కి కర్మ
పువింట । న్నేయగ నాశాబాణో । పాయంబున జిత్తరాజు నడుమది చేసెన్

క॥ హింసించెడినరాసుల । సంసారోత్తీర్ణశాస్త్ర సద్ధర్మగుడై । హా సా
రోహాణుడై మిా । మాంసోత్తరకాంచన శతమానసరాజా ॥ వ॥ అ
నుచుమనోవృత్తులం దెలుపువారును మోక్షంబునన్నురు కటాక్షవీక్షణా
లేశంబునసులభంబగు గానిదుష్కరాభ్యాస యోగంబుల లేదనువారు
నుమనోవృత్తి వాయునిరోధంబైన యోగాభ్యాస బలంబులేక జయింప
రాదనువారునుజీవ పరైక్యస్వభావంబునబవన సంకల్పంబు ప్రయాసం
బుగానిల్పుగాన ప్రయాసంబులో గాస్పదంబనువారును రోగంబులపుంచ
ప్పిన వాయునిరోధ యోగఫలంబ నికాయుర్మహత్త్వంబనువారును యో
షాయామహత్త్వ మహిమంబులు సిద్ధక్రియానురాగికా మణిమంత్రతప
స్సిద్ధులంగలవనువారును శివాగమప్రోక్తంబైన మంత్రలయహఠ రాజ
యోగంబులలో మంత్రరాజయోగంబు శివపంచాక్షరీ యుక్తంబై కల్పి
తాకల్పితమాలికాజపంబునయ్యంబైన యజపామార్గంబు నంబ్రవే
శించిబ ధత్రయరేచకపూరకకుంభకంబులంగుంభించి కర్మాష్టాంగహఠ
యోగ ప్రయాసంబునసష్టైశ్వర్యయుక్తుండగు చునీశ్వరాను గ్రహశ
క్తినిపాతసమయంబున సదాచార్యాను గ్రహంబునసాంఖ్యతారకం
బులమిాఱికేవలకుంభకంబైన విరాజయోగంబున జాగ్రత్స్వప్నసుషు
ప్తులనతిక్రమించి నిష్ప్రపంచంబైన పెన్నెలబయలునను సరించిదుర్భరా
నందసముద్రంబునమునింగి తెలుపు మఱుపుతలంపుస్వరూపాను సంధాన
ధ్యానజపంబులులేక యమనస్కంబైనతుర్యంబున నెఱుకసెడకతా
దానగను జతుర్విధయోగరహస్యంబు లందెలుపువారును వేదాంతశా
స్త్రంబులని రామయనిరాభాస నిర్వికల్పనిష్ప్రపంచంబైనసనాతన బ్ర
హ్మచిదంశంబు నరజ్జునకిన్ స్థాణువులులేని యహిరజితచోరాద్యారోప
ణలెట్లట్లతోచిన మాయాప్రపంచంబుదబ్బరగు టంజేసినంవిన్మాత్రుడైజీ
వుండుతన్నుదా దెలిసినముక్తుండగు మాయానవిభ్రంబునతన్నెఱుంగ
మింజేసి బద్ధుండగునీబంధ ముక్తులునాత్మకులేవు సంకల్పస్వభా వంబను
వారును యాత్మసాక్షాత్కార పరుండైనకారణగురుండుశక్తినిపాత సం
మయంబున దోచుచునను వారు నుకర్మముక్తులు మహాసంకల్ప భోగం

బులగలదనువారును సద్భక్తినిగాని యీశ్వరానుగ్రహజ్ఞానంబు లేవను
వారును మఱియుదక్కినవారు నుబరివేష్టించి కొలువసింహాసనంబున సీ
తాసమేతుండై యొప్పు శ్రీరామచంద్రుండదలంతునని మఱియు నారదుం
డిట్లనియె ॥ గీ ॥ గోకులావాసు గోవిందుగోపినాథు । వేణునాదాను భవ
మునవెలయువాని । స్త్రీలతోగూడిక్రీడల జెలగువాని । రామకృష్ణాఖ్యు
నామది భేమదలతు ॥ క ॥ చక్కనిబాలుండనుచును । చెక్కిలిముద్దాడు
స్త్రీలచేసన్నలచ । న్ముక్కులగిలిగింతలచే । జొక్కింపుచు గేలిసేయుసు
భగుదలంతున్ ॥ గీ ॥ శుద్ధబుద్ధసిద్ధి సూక్ష్మస్వరూపుని । సర్వభూతకర్త
సర్వమయుని । సర్వకారణాత్ము సత్యసంకల్పుని । ప్రణవపరునిరామభ
ద్రుదలతు ॥ గీ ॥ రూపురేఖలేని రొక్కమైయొక్కటై । వేళపాళలేకవె
లుగుచున్న । రామచంద్రుబ్రకృతిర హితుమహాత్ముని । మదినిదినమునే
నమస్కరింతు ॥ గీ ॥ చింతసోకబోక జేటుకుపోరనీక । లెక్కలేకయొక
టితక్కుగాక । కలిమిగానరాక తెలివియొవదిదీక । ఈసనాకనేర్పువాని
దలతు ॥ గీ ॥ అనుచునారదుడు నాదిత్యనణుగా । భానుబింబమధ్య
పరునిగాను । సర్వసాక్షిగాను జానకీవల్లభు । సన్నుతించిమదిని సంతసి
ల్లె ॥ మ ॥ అనునావ్యాసునితోడ ధర్మజుడుబోధానంద మగ్నాత్ముడై ।
తనివోదింక మునీంద్రచంద్ర పరమార్థజ్ఞాన సంచారముల్ । ఘనక
ర్మంబుల త్రోవభక్తిగతి సాకల్యంబులౌనట్లుగా । వినుపింపుండన వాని
పల్కుమనసు వ్విల్లూరనోరూరగన్ ॥ సీ ॥ భూనాథసి ప్రశ్నపు రుషార్థహే
తువులో కోపకారంబునౌగనంగ । పురుషార్థవిగతులై పోయిసంసారా
భివృద్ధియేపురుషార్థ సిద్ధియనుచు । బెండ్లాముబిడ్డలు పెనిమిటియనుకొం
చుకంటు కాపురమిదియంట దేల । హాయియెన్నడు లేకనన్నింటికే కా
రికడగండ్లగున్నలై యిడుమపడుచు । నొక్కనాడైన నొకయింతయు
బ్బులేక । పడుచులేచుకునుండుట కెడములేదు । యెవ్వడైనను తమగ
తికొప్పరయ్య । యేమిచెప్పుదు నీవెఱ్ఱి కాముకులను ॥ క ॥ ఇటువంటిమా
నసభ్రమ । నెటువలెగడుపంగవచ్చునీశుడుసహాగా । మటుమాయనటన
లుచూ । మటనిజమాగాదెమఱియుజోద్యముగలదే ॥ ఉ॥ నేననునాది

యా నెఱుఁగ నేననునోటిదినోటనుండగా । నేననహంకృతేయెఱుఁగనైతిక
నిక్కుచునోటుఁజెందుచు । న్నేనననెవ్వఁడోయగుచు నేనును నేను నిజంబు
లై భ్రమ । జ్ఞానవశానజీవుఁడగు సంసృతిబొందునరాధినాయకా ॥ గీ॥
నేనుగలిగిన నీవును గానబడదు । నేను నీవును గలిగిన నిగుడు జగము । నీవునే
నును నొకటైన భావమెపుడు । గానబడునట్టి కాలంబు దీనికవధి ॥ గీ॥ వీఁడు
వాఁడనినాత్మకెవ్వాఁడు గలఁడు । నాఁడు వీఁడను మానసనైభవంబు । వాఁడు వీ
డును నొక్కటౌ నాఁడ జూడ । నెవ్వరెక్కడ గానయెయెఱుక దక్క ॥ గీ॥ దృ
ష్టిగను పట్టునవియెల్ల దృశ్యమండ్రు । దృశ్యములుగాల్చు తెలివి తెలివియం
డ్రు వెలిప్రపంచంబు నీవును విడిచిపెట్టి । నిర్వికల్పసమాధిలో నిగుడవయ్య ॥
చ॥ చదివెడి శాస్త్రవాసనలు సన్నుతిగోరెడి లోకవాసనల్ । కదలుచు
దీర్ఘయాత్రలను కాలము పుచ్చెడి దేహవాసన । ల్మదమని వాసనాత్రయ
ముమానిసి జంబగు శుద్ధవాసనా । స్పదగురుబోధలందుటలు సారము ముట్టు
టయెంచిచూడఁగన్ ॥ గీ॥ శాస్త్రలోక దేహసామాన్యవాసన త్రోవ
నూడ ముక్తి త్రోవగూడదు । గాకమానె నేని కర్మంబు పాలగు । నరవరేణ్య
కపరమక్కఁ జేల ॥ గీ॥ తనకు దానె కాని తనకెద్దియును లేని । తలపు కలుగు
వాఁడు తత్త్వవేత్త । తగిలనేని పోదు తలపు నదత్త్వంబు । తగదు గురుని మీఁది
తలపు వీడ ॥ గీ॥ తనువు నీవుగావు తలపులు నీవుగా । వింద్రియములు గావు
యెఱుక గావు । తెలుపు మఱుపు లేని తెలివియే నీవయా । చింతదీరి ముక్తి
కాంతగూడు ॥ గీ॥ నీవు గలుగు చోట నిబిడీకృతానంద । సంభ్రమంబు ప
రమ సంభ్రమంబు । నీవు లేని చోటు నిబిడాంధకారాది । బంధకంబు కర్మ
బంధకంబు ॥ క॥ లీలామానుషవిగ్రహ । నీలో నేనిన్ను నీవు నీవే కనగా ।
నీలో నాశ్చర్యంబులు । నీలోననె పుట్టు నణగు నీరై యుండున్ ॥ క॥ రాన
య్యానర్మతెనయా । జీవుఁడను భ్రాంతి విడిచి చిత్తములోన । స్థిరనీవనిక
నుసీ । భావన నీవౌట దెలియబడును మహాత్మా ॥ క॥ జ్ఞానము సులభము
కష్టము । లౌనీ రెండును గనుగొనుటలివి యెట్లనినన్ । తానని యెఱిగెడి యెఱు
కే । తానని సులభంబు నాను తాఁ గష్టమహా ॥ గీ॥ సర్వసాక్షి గలిగా కసం

శయుంబు । దీఅనామీద టనుగానిడిష్యమైన । సుఖము దోచదు నాతోచు
సుఖము వనకు । వేరుగాకుండ జెలి సెనాధీరుడగును ॥ గీ॥ అనఘ బ్రహ్మోప
దేశదృష్టాంతమెల్ల । దెలియ జెప్పితినీవును దెలివినొంది । సకలసామ్రా
జ్యసౌఖ్యముల్ సమతనొందు । మెరుకవంతున కెల్లున్న నేమికొదువ ॥ గీ॥
వెలిప్రపంచంబు మిథ్యని తెలిసితన్ను । నెరుగనేర్చిన యోగీంద్రుడింటనున్న
యడవినుండిన యూరెంటినడకసమమె । కాకమఱియాత్మకీసటలాకారణం
బె ॥ క॥ ప్రారబ్ధమనుభవించక । తీరదు యాగామియంట దేహ్యాదుపగు
సక । సంచితమనిసంచితంబులు । తీరును సనుగన్న వేళధీరాత్మునకున్ ॥ మ
ఱియుగర్మంబెట్టిదనిన ॥ సీ॥ కర్మముల్ చేసినగడతేరగూడదు సేయకుండిన
గస్తుల్లాయుసుడు । చేసినకర్మంబు శివునకర్పింపుచు ఫలసంగరహితుడై ప
రగనాయు । చేసియుగర్మంబు సేయకుండిన నేర్పు త్రిగుణభావంబని తెలి
యవలయు । కర్మంబు లెవ్వనిఘననిత్యనైమిత్తి కాచారనియమంబులం
ద్రుబుధులు । ఫలములీడైన త్రిగుణస్వభావమనుచు । నైనయధి
కారము కొద్దినాచరింప । వలయుగురువాక్యపద్ధతిన రసగాను । యాత్మ
సాక్షాత్కారించుపర్యంతమధిప॥ గీ॥ సకలమాయాప్రపంచంబు సగుణ
మయ్యె । సగుణనిర్గుణరూపంబు సాక్షియయ్యె । సాక్షిరూపంబు నిర్గు
ణరూపు సచ్చిదానందమును రామచంద్రుడయ్యె ॥ గీ॥ అట్టిరామచం
ద్రునన్నిశంబుకీర్తన ధ్యానములను నాత్మదలచితలచి । శాంతహృదయుడ
గుచు ॥సత్సంగమున జేరి । భక్తిసేయునతడుభాగవతుడు ॥ గీ॥ కర్మభక్తు
లచేతను గ్రమముతోడ । చిత్తవిశ్రాంతినొందును శీఘ్రమందె । కావున
ను గర్మభక్తులు జీవునికిని । సేయవలసినకార్యంబు సిద్ధమయ్యె ॥ సీ॥ తా
మ్రమృణ్మయశిలా దారురూపంబుల భావించు బూజించు పామరుండు ।
పిన్న పెద్దలటంచు వేర్వేఱుపడునసన్మానించు మహాపేరంచుమధ్యముండు । తా
రతమ్యము లేక దైవమందఱి యందునున్న వాడని చూచునుత్తముండు ।
నీయుత్తమశ్లోకు డీశ్వరుదర్శించుకన్న వానినతండు గాంచుచుండు । నట్లు
గావునసీతోచు నఖిలజగము । సందునీశ్వరు నీశ్వరునందు జగము । వేఱులే
కయు వెలుగొందు విధము నీవు । తెలిసికృతకృత్యుడవు గమ్ము ధీరహృదయ॥

గీ॥ ద్రావ్యమృద్దారుశిలలనుదలఁతుతోన। యీశ్వరుండనిపూజింప నేమిఫల
ము తనమదినయుండునీశుండుతన్నుదాను। దెలియనేరనివానికి దైవమేదియు

సీ॥ అష్టైశ్వర్యనామకీర్తనల్ సల్పుటాగానొనరించు నెవ్వఁడు సొంపుమీరుచుండు
నత్యంతవాంఛతో నఖిలేశుచారిత్రమింపారి నెవ్వఁడాలించుచుండు। సర్వ
సంగత్యాగస మవనిత్యైశ్వర్య సంపూర్ణ్ణ నెవఁడు భోగించుచుండు। దేశిక
శ్రీపాదతీర్థ ప్రసాదముల్ స్వీకరించు నెవ్వఁడు చెలఁగుచుండు। వాఁడెధన్యుం
డుమాన్యుండు వాఁడెతుండు। వాఁడెశక్తుండు ముక్తుండు వాఁడెఘనుఁడు।
వానివెనువెంట నీశుడేవేళ నైన। బోవుచుండును రఘునాధుఁడనఘచర్య॥

శా॥ సత్సంగంబును సాత్త్వికాచారము విశ్వాసంబు వైరాగ్యము। న్నైర్మ
ల్యంబును క్షాంతియును సద్భక్తియు నిత్యత్వము। న్మాత్సర్యాదు
లులేకయుండుటయు సన్మార్గంబు లీయోగిక। త్యాత్మా మహంబు నదన్న
జెంపహృదయంబు పొంగగా బోధింపఁ డే॥ వ॥ అనియానేకఫలంబులు గర్మ
భక్తివైరాగ్యంబులకు తృప్తిశాంతి కారణంబని యెఱింగించు సద్గురుం
డూపసందర్శన సుఖహేతుత్వంబు నుండియుండుంగలుగానుచు మారెడు
వాడుండు ధర్మజునకిట్లనియె ననాదినిత్యకల్పితమైన యజ్ఞానియందు
మిథ్యారూప ప్రపంచంబునుదోచిన తెఱంగెట్లనిన మాయాబ్రహ్మసా
న్నిధ్యంబున శుద్ధస్ఫటికంబుమీద ద్వానానీకుసుమంబు ప్రతిబింబము ఛా
యదోచినట్లు జీవుండు గనుకట్టినాజీవుండు ముఖంబునుండి విశ్వుండను
పేరిటవిషయంబులు ననుభవించు జాగ్రత్తవంబునందై జననామధేయంబున
స్వప్నంబున గంఠప్రదేశంబున దజ్జాగ్రద్వాసనాయుక్తుండై వక్షఃప్రదేశం
బు నంబ్రవేశించి సుషుప్త్యవస్థంజెంది ప్రాజ్ఞుండనంగన హంకారంబును
తమంబు నందులీనంబై యుండేమి యెఱుంగనుసంవిత్తుసాక్షి రూపంబున
నుండుటంజేసి తత్సాన్నిధ్యంబున నుండివచ్చుంగావు ననిందాకనేను నే
సితినోయని యూరకుండనీక విషంబుదెల్పు దట్టోధంబు చిత్తసహాయంబు
నందెల్పు నాసంవిత్తుసాన్నిధ్యంబు లేకున్నయూరకుండుదను తెలివితెలుపుం
డనలయు నాయహంకారంబెప్పుడు జాగ్రదభిముఖమగునప్పుడు సంవిత్తు
సాన్నిధ్యసహాయ తాత్పర్యంబున సుఖంబుననుంటినను నెఱుకసంప్రా

స్వప్నంబగు నాసుషుప్తినుండి తుర్యనామంబునందు ర్యావస్థనొంది బ్రహ్మా
నందంబనుభవించుచు నాభినుండి తుర్యాతీతంబున నతీతనామంబు ధరి
యించి మూలాధారంబున నరతుణంబు పరమానందసుఖస్వరూపంబున
నుండి యథాప్రకారంబుగా తిరుగునతతంబీయ వస్థాపంచకంబుల పంచ
దేహంబులు ధరియించి యీపంచకంబులంగూడునిది యోగియెఱుంగు
నితరులెఱుంగరాదీవుండాత్మ వాసనామయంబున నవస్థాత్రయంబు
లందాటి వాసనాత్రయంబులం ద్రోసి వాసనయు ద్రోపనాత్మైక్యానుభ
వంబగు తదాత్మానుభవనారంబున బంచదేహావస్థాభిమాన భంగంబై
హృదయగ్రంథినాశంబున శుద్ధజ్ఞానంబు సంబ్రహించంబు లేదనుటలుపప
న్నంబగావున సుషుప్త్యవస్థయందు జిత్తుసాక్షియని చెప్పుట లుపచారం
బు శుద్ధసంవిత్తునందు ప్రపంచభ్రాంతి రజ్జునందు సర్పభ్రాంతిదోచి పిద
ప లేనినెఱుంగున భ్రాంతిపీడిన ప్రపంచంబులేదై సందోచనట్టినేని ధనశ
శంఖంబుజూచి పచ్చనిభ్రమసిన నందుపచ్చన లేదు తియ్యని పాలకు జేద
న్న దోషభ్రాంతియేగాని తియ్యనిపాలకు జేదులేదనినిశ్చయంబు సుజ్ఞా
నమార్గంబుననున్న దన్నట్లుగా దెలియ జగద్భ్రాంతి శ్రీగురు కటాక్షం
బునందీఱునీవును సద్గురుకటాక్షంబున స్థానత్రయవ్యతీతంబై నతుర్యం
బున బరమానందంబు నంజెందుమాసుఖంబు బుద్ధిచేత నెఱుంగంబడు బు
ద్ధికి దెలివిలేదన్న నా నిజంబు బుద్ధిజడంబు గావున బుద్ధిచేతగనుటలు పప
న్నంబుగాదైనను గన్నులుండినంగాని సూర్యునిదర్శింపంగూడదు నే
త్రోపాధిని సూర్యాంశంబైన నేత్రదృష్టిసూర్యుని గన్నట్లు సంవిత్తు బు
ద్ధ్యుపాధినింగను నంతఃకరణప్రతిఫలితంబై నచిత్తు బుద్ధ్యుపాధినితన్ను దా
జూచునగ్ని యంశంబయినదృక్కు తత్సహాయంబున దన్ను గన్నట్లు వృ
త్తిశూన్యంబైన బుద్ధ్యుపాధివశంబున దన్ను నాలోకించుచు ద్వివిధంబైన
ట్లు సుఖంబునంజెందు నా బుద్ధిశక్తియగు చిత్తువాసనాచతుష్టయ మాలి
న్యంబు లేకుండుటంజేసి బుద్ధ్యుపాధినిదన్నుదా జూచుకతన నంతఃకరణో
పాధియు పపన్నంబగు వెంబడియు బుద్ధిశూన్యము నచో బోధతోగూడంగా

వున శూన్యమసంగాడైనను సుషుప్తియగునా సుషుప్తియగుంగాకయం
టివేని నాసుషుప్తినిర్వాసనయై యుండియునందేమి యెఱుగకపిద పనజ్ఞా
నంబునొందెడుగావున సుషుప్తిగానిదే బోధంబో గూడిన దుర్వ్యామాబోధ
లేకున్న నజ్ఞానంబగును విసయాహంకార మాలిన్యనృత్తి శూన్యతయు
బుద్ధి శూన్యతయాబుద్ధి శక్తియైనచిత్తు సంపత్తునంజూచుచు సుఖస్వరూ
పుండగుట బ్రహ్మానందంబు నంబొకృచునా బాహ్యంబు మఱచునప్ప
డుజ్జప్తిమాత్రుండై బుద్ధిచేగాని తెలియరానివాడై యుండు నాసమాధి
సమయంబున మనోలయచిన్ని కాశంబైననెఱుక నక్కాలకాన ప్రపం
చంబులేకుండు నాసమాధ్యంతరంబున లయంబైన మానస్సున కాబహి
ర్వ్యాపారంబులుగు జెట్లనన దిధంబు నదు రంగంబులంబూన్చి యు
భ్యాసమార్గంబున నడిపించుచు నుత్ర్వరభిసందునరకుండ యధాకృ
మంబుగానదు చునట్లుబుద్ధికిన్నత్తి సూన్యంబైనప్రారబ్ధ నాశపర్యంతం
బనుగకేబరంబు సుఖదుఃఖంబు లందెండనల్లండు నాత్మాలోకనపరుండై
నవాడితర ప్రపంచంబుగనియు నుంగననివాడై యుండునని మఱియు మా
నీంద్రుండిట్లనియె ॥ సీ ॥ బ్రహ్మంబునేనని పలుమారు ననవచ్చు బ్రహ్మ
బోధమెఱుంగు భావమరుదు । వేదాంతశాస్త్రముల్విభజింపగావచ్చు
నాత్మార్థముల దెల్పుటదియరుదు । సర్వంబులును రోసినన్యాసిన నవ
చ్చు శూన్యమార్గంబులో జూచుటరుదు । అవిబంధమోక్షంబులని చె
ప్పగావచ్చుదాను గానిలకడదనరుటరుదు । తనువునర్థంబుగురునివియ్యన
గవచ్చు । దాగిమొనసిన లోభంబుదీఱుటరుదు । మనసుసామర్థ్యమె
ఱిగెడిమర్మమరుదు । అంతతానయ్యగా కుండుటదియరుదు ॥ గీ ॥
శుష్కవేదాంత సిద్ధాంతసూటిపరులు । ఆత్మనెఱుగక యర్థమయ్యర్థ
ముగను । జెప్పచుందురు లోకులజెరచుకొఱకు । నిజముగనిష్ఠార్థమై క
ల్లనిజములాయె ॥ మ ॥ అరయన్ బ్రీతిపరాత్మ రాత్మజుడుబ్రహ్మానందన
పర్వంబుగా । గుర్యయించెన్ని బిడీకృతామృతల సత్కోలాహలోల్లాసి
యై । గురుకారుణ్యమహా ప్రభావమున గోరన్ కీర్తియుంగోరబ్రబ । హ్మ
రుషీంద్రుండుపల రాజుత్రోసనియె వాజ్మాధుర్యచాతుర్యుడై ॥ మ ॥ మ

నుజేంద్రాగ్రణియెల్ల నారదుఁడు రామస్వామి సంగూర్చి చా । లసమస్కా
రములొప్ప జేయుచును తుష్టావించెదత్త్వస్వరూ పుని దేజోమయు సూర్య
మండలగతుఁ బూర్ణాత్మునాదిత్యవ । ర్ణునిలోకేశుఁబు రాతనున్ శౌరి
నకీనున్బుద్ధి నూహించుచున్ ॥ గీ ॥ రఘుకులాధీశు లోకాభిరాము విష్ణు
సజునపారచి దాసంకహారి ముకుందు । బరమపురుషు నేకమైనరగువా
ని । సంవిదాత్ముని శ్రీరామచంద్రునంతు ॥ గీ ॥ మునులు కొల్వజాలధనమై
నవాసిని । బాహములను జెలువుఁడరమపురుని । సొత్తానెయగుచునన్నిం
టికధికమా । వానిఁదలచి మ్రొక్కి వాఁడనుచు ॥ గీ ॥ నాఁడనారదుండు
సంభ్రమమ్ముగాఁబడుచుచు । మఱియు మఱియు రామమహిమఁదలచు । మను
తగలుగువారి మర్యాదగాఁ బోలు । మఱికొనిర్మోగిరూపు మాటలాడు ॥ మ
హేంద్రాది సుస్పన్నగ్రహములాట్టాంగాడ యోగిసరితు । గరినసర్వ
శ్రీమయజ్ఞదాన జపసంధ్యానందనాదిక్రియా । చరణమ్స్న సముద్రము
లి త్రివిధగీతా బ్రహ్మవిద్యాధురం । ఘనులున్వేద పురాణశాస్త్రములు
సీతారామనివేకదా ॥ గీ ॥ అనుచునిట్లు సూక్ష్మనక్షలంతరాత్ముని ।
శాంతుసీరజాక్షు సత్యధనుని । బ్రహ్మమూర్తియైన రామచంద్రస్వామి
సన్నుతించుచున్న సమయమునను ॥ సీ ॥ శ్రీరాముఁడప్పుడునారదు మునీ ద
రనిలిచిమౌనీంద్ర నేనీవు సేయుసన్నుతుల్మెచ్చి ప్రసన్నుండనైతి నిష్టార్థ
మూల్వేడుము కొసరసనిస । నారదుండిట్లనె నాను తికిష్టంబుసీమూర్తి గన్న
దే నేఁడు నేను । ధరగృతార్థుఁడఁబున్య ధన్యుండఘనుఁడ నాజన్మమిప్పుడు చా
లసఫలమయ్యె । దవమీఁడే రెబంటను దపమునెల్ల । ననఘమీపాదదర్శ
నమబ్బినప్పుడె । నిమ్మలంబాయె నద్వైతనిజమునేఁడు । స్వచ్ఛమైనట్టి
నీనామజపము చేత ॥ శా ॥ ఈకీర్తిఁగొనియాడు నారదుని దానీక్షించి సం
తృప్తిమనిం । కారావోయివరంబు వేఁడుమనునా కాకుత్స్థుతో మౌనినిఁ ।
జేరేదిమ్మని కోరనిచ్చెదయతో శ్రీరామచంద్రుండయో । ధ్యారాజ్యం
బున జానకీసహితుఁడై ధర్మంబుపాలించుచున్ ॥ సీ॥ ఇదిరాఘవస్తవంబిది
యుత్తమోత్తమంబిది సర్వసౌభాగ్యమిచ్చియుముక్తి । ఇదినారదప్రోక్త

ఇది వేదసారంబు యిదిరహస్యశ్రేష్ఠమిది శుభంబు । యిది తపస్సారంబు యిది
పుణ్యపాకంబు యిది త్రికాలంబున జదువువారు । పుత్రమిత్రకళత్ర పౌత్రా
భివృద్ధియు నిచ్చకల్యాణంబు సచ్ఛ్రీక । రములు పాడియు బంటసంభ్ర
మములింట । గలిగియుందురు సంపూర్ణకాములగుదు । బుద్ధివాక్కా
యకర్మములు పూర్వకర్మ । మైన సంటదు సిరియుంచునట్టివారి ॥ ౯ ॥ గీతా
నామసహస్రము । సీతారామస్తవంబు శ్రీగురుకరుణ । నీప్రీతిబక్షించును
నెవ్వం । డాతని నారాయణ సముఁడంచు మహాత్ముల్ ॥ ౧౦ ॥ అనియిట్లు
వ్యాసుండు ధర్మజున కెఱింగించిన నని విని సంతుష్టాంతరంగులై శౌనకాది
మునులటమీఁది వృత్తాంతం బేమి చెప్పె నెఱుంగింపు మనిన ॥ క ॥ వేదాం
తతత్త్వనిశ్చయ ॥ వాదాస్పదధర్మ చరిత వసుదేవసుతా । వైదర్భీసత్కా
ర్తా । మోదకరీ పాపవినోద మునిసంఘనాథా ॥ ... ... *

మాలినీ ॥ సముఖసుసవిలాసీసు ప్రసన్నాత్మవాసీ । భ్రమతిమిర
దినేశాభక్తలోకప్రకాశా । అమితగుణ చరిత్రా యార్యసుస్తోత్రపా
త్రా । విమలపరిణనసీ మాన్యకృష్ణసంశాద్ధిసోమా ॥ ... ... *

గద్య ॥ ఇది శ్రీరామచంద్ర పరప్రసాదలబ్ధ కవితావిలాస
శాండిల్య గోత్రపవిత్ర కృష్ణయామాత్యపుత్ర వినుతగుణ
ధైర్య మల్లనార్యప్రణీతంబైన శ్రీరామస్తవరాజంబను
మహాప్రబంధంబునందు హరిధ్యానపురస్సరంబైన
శ్రీరామకృష్ణస్తోత్రంబును ధర్మజుండు సుజ్ఞాన
భక్తికర్మప్రశంస జేసిన వ్యాసభట్టారకుండు
సవిస్తరంబుగా దత్త్వధర్మంబులం దెల్పు
టయున్నది ప్రథమాశ్వాసము.

శ్రీరామజయము.

శ్రీ రామస్తవరాజము.

ద్వితీయాశ్వాసము.

శ్రీ మద్ద్వైభవకారణ
ధీమన్నుతదేవ దేవదివ్యమునీంద్ర
క్షేమంకర వేదార్థ
ప్రేమాస్పదజనవిహారి శ్రీకృష్ణహరీ.

వ॥ దేవా సూతుండు శౌనకాదిమహామునీంద్రులకిట్లనియె. నట్లు శ్రీకృష్ణద్వైపాయనుండు కౌంతేయాగ్రజుం గనుంగొని సర్వప్రపంచంబు మనోవికారంబు గావున మనస్త్యాగంబుసేయవలయు దన్మనస్త్యాగంబునకు గురుసేవ కారణంబని యిట్లనియె ॥ గీ॥ తల్లితండ్రిలేనితనయునిపోలికె । సతికిబతియులేనిచందమునను । గురువులేనివిద్యకూడదెందులకైన । నజునికైననిజమునరసిచూడ ॥ గీ॥ తల్లిదండ్రిగలరుతగదన్మజన్మాన । నరయబంధుమిత్రులట్లకలరు । తన్నదెల్పుగురుడుతగదొరకడుభువి । దొరుకుబెల్లముక్తిదొరుకుటధిప ॥ గీ॥ తల్లిదండ్రిఋణము దైవర్షిఋణమును । దన్నెరుగదీరుతత్త్వమందు । బరమగురునిసేవ పాటింపకుండెనా । ఋణముదీరదంద్రుమహర్షిమునులు ॥ గీ॥ సూచకనిషిద్ధబోధకవాచకులను । గడగికామ్యకర్మసముయకారణులును । ననగనెనమంద్రుదేశికులందులోన । సద్గురుండగుకారణాచార్యవరుడు ॥ గీ॥ అట్టికారణగురురాయడైనవాడు । రామభగవానులేకానిసీమలోన । నితరజనులుతమ్మెరుగంగనెంతవారు । నరుడుగురుడనిపల్కుటన్యాయమధిప ॥

సీ॥ సద్గురు ధ్యానాత్మ సంపన్ను లగువారి సరి కాలి నాగ్రిందు నున్న
నికలేము । సతతంబు కారణాచార్య సేవ నానిరి సద్గోష్ఠి నాన్యనిక
గాము । శ్రీగురుశుశ్రూష సేయనేర్చిన వారి చరణరేణువులము కామ
గాము । దేశికప్రీతిగా దాసులై చేర్చిన వారి సరిగ మానార్తి మొప్పగను
గాము । దానమాన చాతుర్యాదులనెప్పుడు నిహించి । మంత్ర తంత్రార్థ
ధ్యయన జపములకన్న । విధాతయాత్రాదికర్మ సన్న్యాసులకన్న । ఘన నా
చార్య సేవనాయనము ॥ క॥ గురు శుశ్రూషలు సేయని । [illegible]
సారమనెడి గ్రంథములందు । [illegible] । [illegible]
[illegible] ॥ క॥ [illegible] । [illegible] (శ్రు)
పాఠ్యసనం । [illegible] । [illegible] త్రాంతము
లుగాగద ॥ క॥ పరసత్త్వ మెల్లను [illegible] । [illegible] దెలియగ నీ
సయట్లా । సరికే ప్రసిద్ధ వాసన । కరివో పారిస్య సము తెలుసుకొనగునే ॥
వ॥ అనిన వ్యాసభట్టారకునకు ధర్మజుండిట్లనియె ॥ క॥ అయ్యా గురుప్రవు
లచరితం । చెయ్యదిశ్రేష్ఠుల వారలెవ్వరిపుడు మా । కయ్యా పాత్రల దెలియ
దు । అయ్యా శ్రీ మధ్యాత్మ మెట్టులాచారింపదగు ॥ క॥ కారణగురుమహిమం
బులు । వారికి శుశ్రూష సేయు పద్ధతులెల్లన్ । [illegible] సేయు పయ్యా ।
సూరిజనస్తుత్య చరితసుస్థిర భరితా ॥ సీ॥ అడిగితి బహుపుణ్య [illegible] ససంసా
రము లెవ్వరిలనపవర్గప్రాపకములు । మాయాశరీర మర్త్యంబులును పురు
షుండు రమణులు విడు విరక్తి తోడ । మోక్షాధికారము ముక్షుండు కార
ణాచార్య జేరెడు జాడనాంగముగను । జెలుపుము మతియేమి తెలుపంగ
వలయునో యన్నియు నెఱిగింపుడనుస్పృహాలు । తోడ వ్యాసుండు సెప్పం
గదొడగెనిట్లు । రాజయోగంబు లెల్ల కారణగురుండు । వాని మహిమ
లు సంసారవర్తనములు । ముందుగాదెల్పుమంతెను మున్న [illegible] ॥ క॥
మాయా సంసారంబులు । [illegible] యకగురుమహిమ దెలియ [illegible] ।
కాయమనిత్యంబనిగురు । రాయని చెంతకు [illegible] ॥

జీవవిచారఘట్టము.

సీ॥ జీవునిసంసారచిన్నలామూలాగ్రముగఁజెప్పెదనువిను మొదలమొదల । స్వప్రకాశమునను చను సహంకారమా వరణవిక్షేపమైనస్వస్వరూపు । మఱపించుపురుషునిభ్రమగఁఱపించిన నిందుచేనిద్రయునెఱుకలేక । వెన్కముం దెఱుగక వెఱ్ఱిపట్టినవాని విధమునసాసచే వెతలబడుచు । వెతలుపోసుకొంచు గొడవనిమోహాతి । శయముచేతఁబట్టిజాలిగొడు । గుడుచుచుండుగాక జడిసియింతటనైన । తొడుసుమాలిపోడుదుఃఖజీవి ॥ క॥ ఆవరణమనగమఱపే । కావునవానసన్న దన్నుగానకయుండ । న్నేవిధమునవానసతా । నైవేఱేభ్రాంతిపెట్టునాత్మునివత్తా ॥ క॥ విక్షేపశక్తియసగా । మోక్షవ్యతిరిక్తమైన మోహవికారా । ల్లక్షలపర్యంతంబుల । రక్షణమునదోఁచుగాపురంబులకిరవై ॥ అదియునుంగాక ॥ క॥ జీవుండిట్లుతనుశ్రీయ । భావనచేగలిగెవానిపరిక్రుతుల్విసుమా । కైవల్యంబునదబ్బర । గావేరొకకల్పితుండుగలిగెన్నపాలా ॥ క॥ అనవినిరాజేంద్రుండును । సనఘునిరాకారమునను సాకారంబే । యనువునగలిగెనుజీవుడు । తనుఫులుమూడెట్లుదాల్చెతద్విధమెల్లన్ ॥ గీ॥ తెలియజెప్పుమన్న దేశాధిపతితోడ । మునికులాబ్ధిచంద్రుడనియెనిట్లు । రాజవర్యవినుము బ్రహ్మస్వరూపంబు । మొదలుగానుబోధపదిలపరతు ॥ అదియెట్లంటేని ॥ సీ॥ అమలమైస్వచ్ఛమైయాద్యంతశూన్యమైశుభ్రమైఘనసంవిద్భ్రమగుచు । నిత్యమైసత్యమైనిర్మలాకారమై యందమైయానందకందమగుచు । పూర్ణమైదివ్యమైబోధస్వరూపమైబుద్ధంబునైస్వతస్సిద్ధమగుచు । నమితమైనిర్వేద్యమైనిరంజనమై పరంజ్యోతిమై మహారణ్యమగుచు । నద్వయబ్రహ్మచైతన్యమైవెలుంగు । నట్టిబైటనునేమిగన్పట్టుకట్టు । లైసనిబ్బందితెల్వికై లేనిదేక । లిగననవలసెరజ్జుసర్పగతిననఘ ॥ క॥ తేకేగల్గినపురుషుడ । యాకల్పితుడనగయాతడౌదబ్బరనా । లోకించితామహాత్త । త్మాకారంబై నయీశుడయ్యెందీనన్ ॥ క॥ ఆయ్యోయుత్తమమధ్యమ । నియోహంబనెడినహామునిగుడెన్విసుమా । వెయ్యేలికనియోహం । బైయొప్పెడిభౌతికాఖ్యహంకృతివలనన్ ॥ గీ॥ ఆదిశక్తియుక్తుడైతమో

గుణియునై । జ్ఞానవిక్రృతితోడగానబడుచు । శబలతోడవిశ్వకారణదేహియై । రూఢికల్పితుండురుద్రుడయ్యె ॥ క॥ ఖ్యాతిగభూతోత్పత్తికి । నాతడెయాత్మస్వరూపుడౌ భూతాత్మా । యాతనిమూపే కాలం । చేతని నిండినను కల్మి నెఱుగుము బయలా ॥ గీ॥ గగనవిస్తీర్ణమై గాలి గాలిచుట్టి । పట్టిమథియింపగానగ్ని పుట్టునీని । యగ్నిముజలమునుపుట్టె నేలయుత్పత్తితోడ । నట్టిపంచంబులను పంచభూతమనినసఘు ॥ క॥ ఈరీతిపంచభూతము । లారయగల్పింపబడియెననిశాయుంబం । బారాధింపబడిస్ఫటికశ । నీరంబు నిపించుకొనును పృథ్వీనాథా ॥

పంచీకరణలక్షణము.

వ॥ వినుమా పంచవింశతితత్త్వప్రకారంబెట్లన్న నీపంచభూతంబుల నొక్కొక్కటి రెండేసిగా విభాగించి యందులో నొక్కొక్క నిజాంశంబు లుంచి తక్కిన నొండొంటి నాలుగేసిగా విభాగించి పంచికలయం బంచీకృతంబయ్యె. తద్విధంబెట్లన్న ఆకాశార్ధభాగంబు జ్ఞాతృత్వమయ్యె తక్కిన నాల్గును వాయ్వగ్ని జలభూములం గూడి మనోబుద్ధిచిత్తాహంకారంబులయ్యె పవనార్ధభాగంబు వ్యానమయ్యె. తక్కిన నాల్గును పృథ్వ్యంబు తేజోనభంబులం గూడి ప్రాణాపానోదానసమానంబులయ్యె. హుతాశనార్ధభాగంబు చక్షువయ్యె. తక్కిన నాల్గును భూనీరమారుతవ్యోమంబులం గూడి ఘ్రాణజిహ్వాత్వక్ఛ్రోత్రంబులయ్యె. కీలాలార్ధభాగంబు రసంబయ్యె. తక్కిన నాల్గును ధాత్రీకృపీటప్రభంజనశూన్యమార్గంబులం గూడి గంధస్పర్శశబ్దంబులయ్యె. క్ష్మాతత్త్వార్ధభాగంబు పాయువయ్యె. తక్కిన నాల్గును వారిధనంజయసమీరాంతరిక్షంబులం గూడి గుహ్యపాణిపాదవాక్కులయ్యె. ఇట్లు పంచవింశతితత్త్వాత్మకంబైన స్థూలదేహంబింక కర్మజ్ఞానేంద్రియదశకంబును పంచప్రాణమనోబుద్ధులం గూడ సూక్ష్మాంగంబు నులింగశరీరంబయ్యె నీరెంటికి కారణంబగుటన విద్య కారణాంగంబయ్యె నీదేహత్రయంబులం గూడి జీవుండు జాగ్రత్స్వప్నసుషుప్తులను నవస్థాత్రి

లాంబు లంబడిపొరలుచు మాంసనిర్మితంబైన యీస్థూలకాయంబు నం
దహంకార మమకారంబు సేయుచు దేహాత్మాభావంబుల తన్నుదా నెరుగ
క కర్మంబులు చేసి స్వర్గనరకంబులం బొందుచు క్షీణభోగంబుల సర్వజం
తుయోని ద్వారంబులం బుట్టుచుం జచ్చుచు నెడలేని దుఃఖంబు నొందు
చుండుగాని సర్వభోగవిరక్తుండై శాంతహృదయుండగుచు నీశ్వరోపాస
నావిశేషంబుల చిత్తంబు గెల్వనేరడదెట్లన్న వినుము ॥ గీ ॥ చీము నెత్తుర
చేతను జిత్తుకుచుండు । మూత్రమల సంయుతంబైన ముఱికి తోలు । కం
పలెంపులు క్రేపులు నిండియుండు । నిట్టిదేహంబు లందవస్థేమి చెప్పుమ ॥ సీ ॥
బయిసి హీనము దుఃఖ బహుళమాకారంబు యెంగిలి మంగల భంగభూ
మి । తేరనవ్వులపోతు దేహస్వరూపంబు రోగాలపుట్టయై రోత కొంప ।
భయములపుట్టిల్లు పాతకంబులబొంది యముబారిగోత్రయై యలతియొ
డలు । మలమూత్ర రక్త దుర్మాంసమీ చెడు డొక్క కసుమాలిబా ముఱి
కస్థతనువు । తోకపురుగుల గుంటయై తోలుతిత్తి । యిడుముపాటుల
కొడిగట్టియై శరీర । మందలాకాంత సౌఖ్యములందుగోరి । కోరి శుద్ధ
పశుప్రాయులైరి జనులు ॥ సీ ॥ గుణములు లోభము లోకములు గరిశలు
యాశలు తలతోకయవధి నోరు । సకలావయవములు సంగ్రత యంబు
లు గులగోత్ర సంగాధ్రములు పాలంబు । మందుసంస్కృతి దొడ్డమమత
కర్మమ్ముగాడి పంచేంద్రియంబులు బల్మిపలువు । పూరియా విషయముల్
క్రూరమృత్యులు ప్రేమాతిశయములు పెద్దతోట్టి । ఋణముసుఖదుఃఖ
ముబాధలురోతకుడితి । కాపురము చెడు మోహంబెకల్ల తెల్వి । బ్రహ్మ
మంచున దోచిన భ్రాంతిగొల్ల । మనుజులను పశువుల కిట్లనఘచరిత ॥
క ॥ ఈరీతి పశుప్రాయులు నై నోష ద్వేషులైదు రాచారులునై । వారు
మవీగును మీనమా । పారని స్త్రీవాంఛ దగిలి వశులైరి నృపా ॥ క ॥ ఆలుం
బిడ్డలకొరకై । జాలిం బడి ధనము గూర్చి చచ్చిన దను కా । వేలాకోలము
నొందును । స్త్రీలోలుండైనవాడు చెడిపోబాడై ॥ గీ ॥ కాంత దగిలిన
వారికి గలదె సుఖము । వారి పోషించుటకు చాలవనరివనరి । తిరిగితెచ్చిన
యవిదాముదిన్న వెనక । యెంగిలైన నుపేక్షించుటిట్లుగాగ । సీ ॥ బహు

విధరోగంబు భార్యానుభోగంబు సిగ్గులచేటునీస్త్రీలకూట । మన్యాంతపా
తకంబంగనాసంగ మంబిహాపరదూరంబులింతిపొందు । దుఃఖస్వరూపం
బుతోయ కేతకుణపొందులుచ్చుంధ మరణంబులువిడచెలిమి । అతిఘోర
నరకంబు సతులలోలత్వంబుతల మొత్తరాములు చెలులగోష్ఠి । గాఢ్యం
చెడిసంసారకష్టపాటు । కోతకూటి బ్రతుకరణ్యరోదనంబు । లేమిచెప్ప
దులేహ్యామంచెరగిదీని । సన్యసించినవాడె బోజాలుపెన్నిపా ॥ సీ ॥ ఇల్లు
వాకిలివోసి యిల్లాలినెడబాసి చుట్టపక్కములనునాదివోసి । పన్నవా
సులువిడివాంఛలు గోరాడిసొమ్ములు దగనాడిజోలివీడి । యాడికసొకో
చ్చియానవమానముల నోర్చినడనడి పోకార్చితోడునుదిర్చి । కర్తృత్వ
ములుమూరి కర్మమ్ముపతేజిభానంబుల సడీగిభగ్రిముగేరి । నిరరసంగంబు
లెల్లనునేహ్యాసుడిచి । యతిమహాదోషంబుల్ యింటియాశవిడిచి । తిరిగి
చూడక దాబయుల్దేరనడచి । పరమహంసజేర జన్మసాఫల్యమనఘు ॥ సీ ॥
సంగవిరక్తుండు శృంగారయుక్తుండు సంగవిరక్తుడుసర్వజాణ । సంగవి
రక్తుండుబంగారు బిడ్డడుసంగవిరక్తుండు సర్వసముడు । సంగవిరక్తుండు
సంతతానందుండు సంగవిరక్తుండు సంభ్రముండు । సంగవిరక్తుండుసం
పూర్ణకాముండు సంగవిరక్తుండుసన్నుతుండు । సంగవిరతుండు చిత్తర
శాంతిపరుడు । సంగవిరతుండు దేవతాసముడుఘనుడు । సంగవిరతుని
సరిసాటిజగతిగలరె । సంగవిరతుండు పూజ్యుండుసభలలోన ॥ ఉ ॥ ఈ
వరగర్వముంవిడచి యీశ్వరునందుల బ్రీతిగట్టిగా । భావసనిర్పియాడు
చును జూడుచు శ్రీహరినామకీర్తన । ల్లావుగ జేయుచున్న జనులంగను
నెవ్వడు జేరువానిదే । జీవనముర్వివేకమును సిద్ధముపాండవ వంశపావ
నా ॥ గీ ॥ పాండవోత్తమవినుపరబ్రహ్మమైన । రామకృష్ణులనామకీ
ర్తనలమహిమ । లేమిచెప్పచు ధాత్రిలోనెవ్వరైన । వాంఛనొకమా
రుబల్కపావనులజేయు ॥ ... ... *

నామకీర్తనవిచారఘట్టము.

గీ ॥ నామకీర్తన సరిసాటిభూమిగలదె । తెలియనేరనిమూర్ఖులు
తీర్థయాత్ర । లంచు దేవతాసేవలెంచుచుండ । బట్టకతిరుగగ్రహాణా

రబాధగాక ॥ క ॥ జారుండైననుమృధా । చారుండైననుగ్రహా స్థసంచా
రుండై । శ్రీరామాయనియొకపరి । నోరాడినజాలువాని నూరేడుల
కుక్ ॥ సీ ॥ తెల్లవారకతొల్లి చల్లనీటిలోవారు కొనొడలెల్లవణుకువా
రు । సీపకాళ్ళుబట్టి నీళ్ళదర్భలచేత సవ్యాపసవ్యముల్ జల్లువారు । బి
గుసుకముక్కులు బిగియించిగొణుగుచు మూగన్న వేయుచు తూగువా
రు । సాముజేసినయట్లు సాగింబడిపడి పొర్లిస్రుకైనిల్వకబోవువారు । బిర
బిరను చెట్లచుట్టునుదిరుగువారు । నెయ్యిబిడుగులునగ్నిలో వేయువారు।
వైశ్వదైవాఖ్య పూజలవరలువారు । కీర్తనలు సేయు వారలకిందివారు॥
క ॥ ఆత్మానేశముచేహరి । కీర్తనపరుడైన వారుకృష్ణాయనుచున్ ।
మూర్తిభజించిన యొక్కము । హృత్కర్ణములోస్వామి యొప్పయుంచుక
యుండక ॥ సీ ॥ అనిశంబునారాయణా యనిచెంగేగిమాట పాటలమరు
మాటలేక ॥ పిలుచుచుప్రత్యక్షములు గోరితలచుచుధ్యానించి పరవశత్వ
మునబొంది । తెలిసిమరచినయట్లు తెలియకమరుపుతో నెంచునెట్లుండు
టనెరుకపడక । నున్నచోటను తనసుందరాంగసై పరబాలునిలీలనిర్భయు
డునగుచు । తిరుగుభక్తినిన్ను వెంటదిరుగుచుండు । తడవులకుగన్న శ్రీ
రాముతల్లిబోటి । ముగునసుతుబాయజాలనిముగ్ధులట్లు । పరమకారుణ్య
నిధియైన హరికృపాల ॥ క ॥ వినవయ్యరాజచంద్రా । మనుజశరీరంబు
లెన్నమంచిదియాగా । పునపురుషార్థముగనుగొను । ఘనులకు నల్లా
రుసుద్దుగా విహరించున్ । మరియును ॥ క ॥ శ్రీరామకృష్ణులనుపని ।
ధ్యానించెనెవ్వరైన తంసునుదలచినవారిన్ । జేరేదేవయచేతను । నారయ
యిందొక కథగలదదివినుపింతున్ ॥ క ॥ నారదమునిశిష్యుండా । త్మా
రాముడు విప్రముఖ్యుడాతండొకనా । డారామకృష్ణమూర్తులు । జేరె
న్నెర్వొప్పవారు జేరిరివానిన్ ॥ క ॥ ఈరీతిబల్కుమానికి । నారాజేం
ద్రుండు ననియెనయ్యా నాడే । తీరునజేరెనుజేరిన । వారేరీతులను జేర
వచ్చిరివానిన్ ॥ వ ॥ అనినగృష్ణద్వైపాయ నుండిట్లనియె ॥ గీ ॥ శరణు
శ్రీజానకీనాథశరణుశరణు । శరణుశ్రీరుక్మిణీ నాథశరణుశరణు । శరణ
ణుశ్రీరామరఘురామశరణుశరణు।శరణుశ్రీకృష్ణహరిహరిశరణుశరణు॥

వ॥ అనుచుభూసురుఁడు శ్రీమన్నారాయణమూర్తిఁ సంగూర్చియిట్లని యొసచ్చి దానందనిలయానీవు రామావతారంబున బాలుండవైయుండు నెడ విశ్వామిత్రుండు తనయాగసంరక్షణంబుకొఱకు మీపట్టంబు ప్రవేశించిన నతనింజూచి యాదేహేంద్రియాది ప్రపంచంబుకొఱకు సర్వంబు గాంక్షింపవలసెగాని దీనివల్లనయ్యెడు సుఖంబులేదెట్లన్న నాత్మవస్తుకామాయ సర్వంపిప్రియాభవతియని వేదవచనంబుపలుకుగావున కామంబులునిరర్థకంబులై యుండుననిమిమ్ముంజూచి విశ్వామిత్రుండు ఓరామా యీదేహికీదేహంబు సుఖదుఃఖమూలంబ గుటనిశ్చయంబండు లకు నొక్కయితిహాసంబు గలదుతొల్లిశుకుండు తండ్రిచేతసను జ్ఞాతుండై మిథిలానగరంబు ప్రవేశించిననతనింజూచి జనకుండిట్లనియె నీవుసంశయింప వలదునీకు దేహేంద్రియాది ప్రపంచంబుగలిగి నట్లుయుండుగానీకు దేహంబులేదు నిన్ననీవెఱుంగు మనిననతండట్లచేసెగావున రఘువీరానిన్న నీవెఱుంగుమనిన మీరునేనేబ్రహ్మ మనియెఱింగితి రటమున్ననిన్నెఱుంగ వేనీవు గురుశిష్యవ్యాయంబు నడిపెంచుటకేటబడియెను సహాయంతవి చిత్రింబడియునుంగాక మారీచసుబాహు వధయును శంకరుధనుర్భంగంబును సీతావివాహంబును పరశురామపరాక్రమభంజనంబును అయోధ్యాప్రవేశంబును కైకేయీకారణంబున దండకారణ్య ప్రవేశంబును సీతావియోగంబును పంపాసరోవరంబున హనుమద్దర్శనంబును సుగ్రీవ సంభాషణంబును వాలిహరణంబును సుగ్రీవరాజ్యాభిషేకంబును జానకీశిరోరత్న పరిగ్రహంబును సముద్రబంధనంబును విరూపాక్షధూమ్రాక్షఅతికాయ మహాకాయమహోదర మహాపార్శ్వ కుంభనికుంభేంద్రజిత్త్వాద్యనేక దానవకోలాహలంబును రావణకుంభకర్ణ ముఖ్యరాక్షస హరణంబును విభీషణలంకా రాజ్యాధిపత్యంబును జనకపుత్రింగూడి సకలపరివారంబుతో భరద్వాజాశ్రమ ప్రవేశంబును గుహాభరతశత్రుఘ్నదర్శనంబును తత్సర్వజన సంభ్రమోత్సాహంబును గురుమాతృజన ప్రియంబును సకలజనసంభ్రమోత్సాహంబుతోన యోధ్యాపట్టాభిషిక్తుండవై భక్తవాత్సల్యంబుతో సుఖంబుండితనిడీవించి మఱియు కృష్ణావ

తారంబున ననేకపరాక్రమంబులు చేసినవారు వేన్నూటయైన పుండ్రు
స్త్రీలతోడంగూడి క్రీడలం జెలఁగు దేవుండవు నీవు కావె యట్టినీకు ననేకనమ
స్కారములు చేసెద జేకొనవే శ్రీరఘువీరా సచ్చిదానందనిత్య పరిపూ
ర్ణపరిభావస్వరూప ॥ గీ ॥ అనుచు విప్రముఖ్యుడా రామకృష్ణుల । బా
డియాడు చుండె భక్తితోడ । మఱియు శరణటంచు బఱిపఱివిధముల । బాం
డకాంక్షి చంద్రపలికెనిట్లు ॥ ... ... *

శ్రీరామస్తోత్రషట్కము.

మ॥ శరణన్నంగరుణించునన్న బిరుదుల్ జాలంబులో చాలెనో। శరణో
హోయన రావదేమి వినవో సంసార తాపత్రయం। బెరుగన్నీయదొ యిం
దు లేవో చెప్పు మాయీ నిర్దయాబుద్ధినే । మరితో మున్ను విభీషణాదులకు
రామా యార్త రక్షామణీ॥ ౧॥ పరగేరావడె త్రోవగానవొ సురల్ప్రా
ర్థించిరో సామగా। నరుచిం సాక్షితో యాంజనేయుని వడిన్నమ్మించితో
జానకీ । చరణాబ్జంబులు నొచ్చెనో యితర దేశప్రాణిసంరక్షనే । మరి
తోయెందుకు యింత సేపుదగ రామా యార్త రక్షామణీ॥ ౨॥ శరణన్వార
లయాపదల్ పరిహరించన్ రాముడుండంగనే । వెరపేలంచును పిన్న పెద్ద
లు బుధుల్ వేదాంతశాస్త్రంబులు । న్నొరయన్నమ్మి విభీషణాదిఘనుల
న్నొప్పించుటల్ సాక్షిగా । మరినిన్నమ్మితి కావు మీదయను రామా యా
ర్త రక్షామణీ ॥ 3 ॥ పరులన్ శిష్యుల తల్లి దండ్రిగురు బాంధవ్యంబుల
న్సఖ్యులన్ । శరణన్వారికి నిన్ను నే సహగనాస్వాభావికల్వంచిన । న్నెర
పుంగావున నాస్వధర్మమిదిగో నే మానీధర్మమే । మరకావన్న శరణ్యునీ
శరణు రామా యార్త రక్షామణీ ॥ ౪ ॥ ధరలోదొల్లిటివారు నేనుసహా
గా దైన్యంబునన్నేదము । వ్వెరపేలంచును నియ్యవేయభయమున్నే దే
మివింతాయెనా । శరణార్థిన్ దిగనాడరాదెరుగ వాసన్వోళనీవిచ్ఛయే।మ
రినన్వల్లనువారలెవ్వరిక రామా యార్త రక్షామణీ ॥ ౫ ॥ శరణన్నాతఁ
డమే విభీషణునకా చంద్రార్కమానట్లు దేవరలంకాపురిదార బోస్తిర

మునువాల్మీకిరామాయణా । ఉపహాస్యంబులు నల్పుటన్నజమ్ములతో న న్నరక్షింపుమీ । మరుమాటాడిన నింకయేననుము రామాయణాత్రా రక్షామణీ ॥ ౬ ॥ అలనాడాత్రిని బిల్వ నాకభయమాయాకాశ వాణి ధ్వనిన్ । బలుకానాక్యము సత్యమౌజయము సౌభాగ్యంబునాశ్రితుల్ । దెలియన్నేరక విన్నవించితిని దేత్యైరిననుఁ బ్రోవని । ర్మలనీ వగతి కావవేదయను రామాయణాత్రా రక్షామణీ ॥ ౭ ॥ శరణాగన్నశరణ్య దాగ దవె హెచ్చైనామనస్తాపము । స్థిరపెంచిన్నిటి నీకునట్టుండగ దేవనేగ నే యేమియుఁ । శరణాగన్న విభీషణాదులు మనస్తాపంబునాగించవే । నాకన్నగుసీస యాశరణ రామాయణాత్రా రక్షామణీ ॥ ౮ ॥ . . . ...

శ్రీకృష్ణస్తోత్రషట్కము.

మ॥ శరణంబింక ననాథదేవయుదిగోవిందా ముకుందా హరీ పత్రియం । బదు నైవచ్చెనుయింకమా కెవరుదిక్కన్నా నిపిస్తానే । మానవుల్లనుణు నొంటనగుసామ్యంబౌనసట్లన్ననెం । దరిమున్ ద్రోపతి సేమదబ్బరకృష్ణా యాపదుద్ధారకా ॥ ౧ ॥ కాళిందీనది చెంతనీవు మురళీగానంబు సేయంగనా । వేళన్కంతమిమోహమందివగతో వేడానదేసుంటివిన్ । తాళంజాలకనాడు కుయ్యిడగనంతన్ గౌగిటంజేర్చితివి । న్నాళ్ళిట్లెవ్వనాగాచితటకృష్ణా యాపదుద్ధారకా ॥ ౨ ॥ యెనహోరక్షకుడంచుకుయ్యిడగవచ్చేనంచునాకాశవా । ణినరున్నక్కడనుండిన స్థితిగోపీ నోజనీవే మినే । తుపునాకర్మమునాటికూరకనెయుండుఁ చేతగాదేనపూ । నపలేతప్పనెయింకనేదహాహాకృష్ణా యాపదుద్ధారకా ॥ ౩ ॥ ధరలోనార్తిజీవాళు బిల్చినపుడే దాసుండనై వాకిటన్ । బరగేదెప్పనుబంటునై తిరిగితప్పా నేమునాటుల్లక । న్నారగన్నప్పడెయోమిచ్చానిదిసీమాననుగాకేమియా । చరణాబ్జమ్ములయింకనీమనను కృష్ణా యాపదుద్ధారకా ॥ ౪ ॥ ఆలుకన్నానిపతిపుత్రతల్లిప్రియభయంబత్యంతమున్ భర్తకున్ । దాంగా గుల్కులుగుల్కురల్లరతిలోపతిరంపనారీతితో పు । తుప్రిఁనక్కించిన నా

కొండరకిముద్దులొ్రవునారీతితో నీ । చలమేలయ్యా ప్రియంబెసీకు మరికృ
ష్ణా యాదవోద్ధారకా ॥ ౫ ॥ కర ప్రహ్లాదవిభీషణుల్ దరవిసత్ కాంతేయు
లున్ ద్రౌపదుల్ । మరియున్నాతుల నీవు బ్రోచుటలు ప్రామాణ్యంబు
లో నేసినా । మొరయాలింతువు లేక యుండినని దేముమ్మాటికింగల్గు శా ।
స్త్రబుధుల్ పల్కరనీవబద్ధమికకృష్ణా యాదవోద్ధారకా ॥ ౬ ॥ అలయింత
ప్రాపయుల్ దుర్గాసతుల్ హాస్యంబుగానవ్వవా । రలవెన్నలిని జారచో
రశతి [illegible] స్వామివై నేమనా । చెలులేపింపగ నెంమి రావలసివచ్చే నేరి
కిల్ బుట్టనే । చలమేలయ్య మహాత్మ నీదుదయ కృష్ణా యాదవోద్ధార
కా ॥ ౭ ॥ ప్రతిసల్ జేసినగాని రావికసహాపర్యాచకా [illegible] దే । జితకా
మాసురవృత్తి నేని పరదేశిన్నే నినే నేనినే । గతిలేకుండిన వాడనే నియెవరిం
గనకొనివాస్తేనిసం । [illegible] బాహ్యవృత్తి నేని బ్రోవుమరి కృష్ణా యాదవోద్ధా
రకా ॥ ౮ ॥ గీ॥ అనుచ నిట్లు విప్రుడా రామకృష్ణుల । జేరజేర తారుస్త్రీ
లతో గూడ । గూడిచేరవచ్చి కోరినయర్థంబు । లిత్తు ముద్దుమంత యేమి
నావు ॥ *

గీ॥ అనిన వారినుచితమైనట్టిపూజల । దనిపి పెన్పడని యొధన్యులార ।
యిటనె మొల్లమీరలిందుండవలెనన్న । సమ్మతించియుండ్రి సార్వభౌమ॥
క॥ ఈరీతిరామకృష్ణులు । నారయనావిప్రవరుడు మాపించినయా । చా
రిత్రమెనయు చదివిన । వారికినీసుఖముగలదు వసుధాధీశా ॥ గీ॥ అనినము
నికిరాజు అశరీర వాణికిట్లు । బలికె నన్నమునియు తొల్లియార్తి ।
తోడిపిప్రసభయమిమ్మని శ్రీరామ । చంద్రవేడుచున్న సమయమునను ॥
గీ॥ గగనవీధినుండి జగమెల్ల మ్రోయంగ । భయపడకుమటంచు బలుకువా
క్య । మొకటివినగబడియె సకలకోర్కులీడేర । వానిమహిమ లెంచవశ
మె భూప ॥ క॥ ఈరీతిగన్న వారికి । శ్రీరాముడు కృష్ణమూర్తి స్త్రీసహి
తముగా । కోరిన కోర్కెలిచ్చుచు । జేరిన యాపేళ సరిగ చేరగవలసెన్ ॥
క॥ ఇటువంటిభక్తి చేతను । కుటిలంబగు చిత్తవృత్తి గోరకమున్నే । పు
టుకునజండెము డించిన నటనలవేము క్తిగలదె నరనుతచరితా ॥ సీ॥ ఇంటి
తోనైనసిల్లాలితోనైననగరికిష్పాలకైన తెగువజేసి । కావికోకలుగట్టి క

చ్చేలువిగిఖంచి బోడికొల్లయై మెసపోచదీ॥ । కుంపకోలయు [illegible]నిందుబూ
డిదెబూపిప్రానలు మెడగొన్న నేసినేత । జటమూలఫణియించి జమునగన్నో
ముదోట హారిహారియనుకొంచునామకోంచు । నేమమునుం [illegible]
టవెడలి । తిరిగియముకొగండోలతిసగమంకొ । [illegible]యుగా
లోవిగువాని । కేశసన్యాస మనె వాని కేశగొను । తా॥ కామమూంధుడై న
న్నగానకంటయు [illegible] [illegible]స్థవాని । [illegible] శ్రీ
యోనిజొచ్చిగర్భము నెత్తి [illegible] వాని । [illegible]యుగ [illegible]
నాగమినంతబై శ్చిన [illegible]స్థవాని । విచ్చిర తాటకోట్ల [illegible]గినాయు
వుచేతపడిపోవు [illegible]వాని । [illegible] ములను
చేసి । వంటబాయకన్నను వెంటద్రిప్పి । [illegible] నములు [illegible]
లోన । గంటకోరాదు వానికియంతపోదు ॥ గీ॥ యుక్ష [illegible]న్న
దానెరిగిన । ఘనునిఁజేరకున్న కర్మమొట్లు । పోవు సత్కృతము గనుము బూ [illegible]
హోము । మైన కేంద్రచంద్రయ ఘము [illegible]కును ॥ చ॥ [illegible]
నంబులజాతులన్యోన్యసీతు [illegible] । యుపవులదా [illegible] ధర్మము [illegible]
షభాషల । సడలదగంబరత్వములు చాటుచు [illegible] రాజచంద్ర [illegible] । [illegible]
నవిద్యయు జడిసి పాసనెము [illegible] చేయనే ॥ వ॥ అదెముసుగ [illegible]॥
సీ॥ గుడిగుంటములుకొంటె గుహాలకారవె వులకూరలనా [illegible] ముల
ను । పండగపర్వాలపాడి [illegible]ంటనునేప్ప వేరంబులనోప్ప జనుల । [illegible]
ళ్ళనుచప్పిడిపిళ్ళనుతిరాలతిరుణాళ్ళతిప్పటలను । పడుగుల [illegible]
వాసులవాత్రిల చదువులపాదములను । విందులవినుకూళ్ళ [illegible]గుణము
ల । పొందుపోరటలను పోరుములను । మోక్షమబ్బదయ్య ముక్తి
కాంతామణి । నాథుఁజేరకున్న సరులకధిప ॥ గీ॥ అనఘయామతించనట్టి
దృశ్యములకు । తల్లివంటిచిత్త దర్శనమున । చిత్రప్రతిఫలితంబు [illegible]
నుపట్టు । కానవింతపట్టిమానసుండ ॥ గీ॥ [illegible] కూటిమనసు [illegible]
నగు । త్రోవగానిము క్తిత్రోవపట్టి । పోవసీదుడ [illegible]
రం పెలాడిజూడు రామచంద్ర ॥ గీ॥ విషయలోలుడగుచు [illegible]నుతు
డ । గురులనింతవినుచు [illegible]గుచు । చింతముఁగినట్టి [illegible]

పదేశమియ్యరాదు తెలియనధిప ॥ సీ॥ ఆలస్యనాస్తికాహంకారపంచక
ద్వేషవిద్యాచోరదూషకులకు । పాషండనిష్ఠురపతితకార్యకృతఘ్నకల
హప్రియవిషయగర్వితులకు । స్తంభనమోహనోచ్చాటనమారణవశ్య
కుహకవిద్యవాదులకును । నటలోభమోహాతిశయకామ్యకరులకు-భోజ
నోర్వనియట్టిసోమరులకు । వినయభయభక్తివిశ్వాసఘనతచేత । గురుల
శుశ్రూషసేయనిక్రూరులకును । స్వస్వరూపోపదేశంబు సార్వభౌమ । యె
న్నివిధములకైననియ్యంగరాదు ॥ చ॥ అనఘనిధర్మజుండనె మహాత్మకయుం
నధికారలక్షణం । బునగురుసేవలక్షణంబుదృఢగజెప్పుమటన్న రాజతో । ము
నివరుడిట్లనె ముముక్షుమార్గము యోగచర్యలు । స్వానుభవసుఖస్వ
రూపమునుమీయిదిగవాక్యముక్కృతిన్ ॥ వ॥ ఇట్లనియె రాజేంద్రా సా
ధనచతుష్టయసంపత్తిగలయతండధికారి వానిలక్షణంబులునిత్యానిత్యవ
స్తువివేకంబును యిహాముత్రార్థఫలభోగవిరాగంబును శమాదిషట్క
సంపత్తియు ముముక్షుత్వంబులనంబడు తద్వివరం బాత్మనిత్యంబు జగంబు
లనిత్యంబులని యెరుంగుట నిత్యానిత్యవస్తువివేకంబను సాధనంబు అందు
ప్రత్యక్షంబనాదివనితాభోగంబుల్తుచ్ఛంబులు స్వర్గాదిలోకసుఖంబులు
నట్లయని యిహపరసౌఖ్యంబులుగోరకుండుట యిహాముత్రార్థభోగవిర
క్తియను రెండవసాధనంబంతఃకరణనిగ్రహంబు శమంబు బాహ్యపంచేం
ద్రియంబనిగ్రహంబు దమంబనంబడు కామాద్యరిషడ్వర్గంబులయుంచు
ట శాంతియనిపించుకొనును శ్రుత్యాచార విశ్వాసంబుగలుగుట శ్రద్ధయ
నిపించుకొనును ఇట్లు శమాదిషట్కసాధన సంపత్తియను మూడవసాధ
నంబు శీఘ్రంబెరుంగగోరుట ముముక్షుత్వంబను నాలవసాధనంబిట్లుసాధ
నచతుష్టయసంపత్తిగలయతండధికారి యనుపించుకొనునని మరియు నిట్ల
నియె ॥ సీ॥ ఎవ్వడనేజగంబెట్టిదిసంసారమెవ్వనికక్కటయెందుగలిగియెం
దునున్నాడ నోయేరూపువాడనో యేచందమే మందమేదియో వ । యొ
కనాటికిని నేను యున్నమన్నట్లుగా కన్నవారలలోన కలసిమెలసి । దలయె
త్తగలుగునాకై పకటాక్షంబులేరీతి నున్నదోయెనదుగలడో । యనుచు
దేహాది సంగ్రహముల్విడిచి । వేదవేదాంత వేత్తలవిభవమెరిగి । నేముగ

దయనుగురుడంచు నెంచువాడు స్వస్వరూపోపదేశార్థ జనుడుభూప ॥
వ ॥ అనియిట్లు వేదవ్యాసుండు ధర్మజుని కెఱిగించెనని సవిసంతుష్టాం
తరంగులై శౌనకాదిమునులు మీదటివృత్తాంతంబేమని చెప్పనేగిం
పుడనిన ॥ క ॥ సురసేవ్యధర్మచరితా । సరసీరుహనేత్ర నేత్రసన్నుతగా
త్రా । నరకాసురకంసాంతక । సరిమునిహృద్వ్యాప్య భరితసుదేవసు
తా ॥ మాలిని ॥ నిరుపమసిరి సద్యోనిత్యసత్యాత్మనిద్యా । సరసనుతి
విధాతాసత్వ సంస్తూయమానభూతా । సురమునిగణవిద్యాసూచన రాకారగ
మ్యా । గురుపిరుధకలాపా గోపికానందరూపా ॥ ... ... *

గద్య ॥ ఇది శ్రీరామచంద్రచరణ ప్రసాదంబు ననితాపిలాసశాంతి
ల్యగోత్రపవిత్రకృష్ణయామాత్యపుత్రవినుతగుణధైర్యమల్ల
నామాత్యప్రణీతంబైన శ్రీరామస్వప్నరాజంబను మహా
ప్రబంధంబు నందువ్యాసుండుసర్వ ప్రపంచకారణంబు
మనంబగుటం జేసితన్మనస్స్వాగంబు కారణాచార్యాను
గ్రహంబు నం జేయవలయును నిధర్మజునకుం జెప్పు
టయుధర్మజుండుగురు మాయాసంసార విరక్తు
లంజేల్పుమని యడుగుటయు వ్యాసభట్టార
కుండు మాయానశ్వరమాచారపరత్వర
క్షణసద్గురుం జేరవలయునని చెప్పుటయు
నన్నది ద్వితీయాశ్వసము.



శ్రీరామజయము.

శ్రీ రామ స్తవ రాజము.

ప్రథమాశ్వాసము.

శ్రీ రమ్యాసక్తశోభన
శారద్యోతా[illegible]క్షుణ్ణగంగాధర దే
వారాధితఖండేశా
[illegible]ప్రియ హరా శ్రీకృష్ణహరీ.

వ॥ దేవా సూతుండు శౌనకాదిమహామునులకిట్లనియె నట్లు వ్యాసుం డు ధర్మజునకుం గొని యిట్లనియె । క॥ రాజేంద్ర విరక్తిమహా । రాజైసని త్యాగమోక్ష రాజ్యాపేక్షన్ । రాజసిరి యోగసిద్ధికి । రాజిగదిసి గంగనలయు రమ్యముతోడన్ ॥ సీ॥ అనసీశయియాయుత్తమాంశ కాశా మునుముక్షుసు నేతినేతివాక్యుల శరీరబుద్ధీంద్రియప్రాణభూజలాగ్ని పవ నాకాశశబ్దస్పర్శగంధరూప । రసమాడసంసృతి భ్రములవిశ్వంబెల్ల జడ మునృశ్యంబు నశ్వరమునగుట । యిదియేమియనుగాను యెట్లకోనిన్ని టుగలసిన యొఱుకనేగానుకాను । మఱియునెవ్వంపని నయులమఱగిమఱగి। కాలెడింట్లోని వాడట్లు బైలుచేసి । నట్టిమూర్తియు నెంపునునిను మ డింప । తన్నుదాగన్న గురు జేరదలచునప్పుడు ॥ సీ॥ జడివానబట్టినచా ద్పునవాదించు నట్టిచదువులపోరుగట్టిపెట్టి । యుదరపోషణ కొరకొడిగ ట్టినట్టి యాభయహాసముల నెల్లవదటగలిపి । నానావిధన్యాయనట న లుతనచేటుగాని యొండ్రొరులదిగానిజరిగి । యేలోకసుఖములు బైలుప చారములోను లోతారముల లోతెరింగి । దేహావస్థాశ్రమా చారదేశ కాల । రూపరేఖాభిమానముల్ రోసివిడిచి । పిన్నపెద్దతనంబులు పింజిగ

ంపి। సూర్యకోటిప్రకాశ సేయు మోక్షప్రదాతకు॥ గ॥ పద్మాసనగాఁ బ్రం
నుకొంపింపం దేపి। వానుగానునట్టివానిగాని। నమ్మదానెనగన్న ధన్యులె
వ్వారైన। వారె పెద్దలు గనసుమతిని॥ మఱియును॥ సీ॥ ఏజాతివారై
ననేస్థితివారైన రేజాతివారైన నెవ్వరైన। రాజయోగమూని రాజ్యాధి
పత్యమై వెలిచూపులో ఘూర్ణలీల చూపు। లోచూపుచూపంగలో కాం
తమయమున్నే యందు వెన్నెల యల్లిండి వెలుగు। లోలోన నుయ్యాల
లో తనువు నమ్మియుండుగ దన్నె గెదియుకోనమంది। హాయికి నోర్చి
త్తుష్ఠిపాయపడగుదు। యెనసిద్దో రాజ్యమున్న యెగ్గు సమంతు। ఛా
రిత్రవిజ్ఞానసగ్రము దారుణ్యాద్యుగ్ర్యాత్య। పాదసేవ్యాదు నాతంపెయ్యసనుభవ॥
సీ॥ గురుకులవాసంబునోర్చి ముచ్చిలోనసంబున నుండి కాయంబునిక్క।
యరగంటిమాయలు గెరప్రాపి నుత్తిని ప్రాణముల బూజన మొనర్చి।
దృష్టిజలజవృత్తస్థమున నిల్పి నుండలికి చేలొక్క లిపియందు। పవన
చిత్తంబులు ప్రవహింపగా జగజ్జాలంబు నతిశయంబయి నుండిన। పరమమైన
ట్టి యుపహోతప్రసవవినోంగ। నాశనోదరము ప్రకాశిల్లునట్టి। రాజయోగ
మనస్కనిర్మలజిత్తార్థ। శుక్లతనుస్థింపు గొరిణాచార్యతప్రసాదు॥ క॥ యోగ
సింద్రిమహిమలిట్లని। వాగింపగ్రిని కైనస్పన్నాను వృక్షైనా। భోగి ద్రిపతి
కైనైనా। యోగడిదియసంగతశమ యుగాతుకైన నా॥ సీ॥ ప్రాణనాదస్వ
రూపముకీర్ణ ఘంటికారవమున బ్రహ్మరంధ్రమున మోగ్రియు। బ్రహ్మరం
ధ్రధ్యానపరవశంబున ముక్తికాంత నెదురొక్క నికళలదేవ్వ। కళలంటియు
పరతిగరగి బిందువుజారసమర సానందాబ్ధి చంద్రుడగును। చంద్రకాంత
పుకోటిశశికిరణంబులుజారకస్వరమందు చెంబవనోంది। సర్వశాంతి వ
హించి నిశ్చింతుడగుచు। ధాత్రినవభూత శేషావతారుడైన। సద్గురు
స్వామి సేవించు సజ్జనుండు। పరమభాగవతారాస్యపాలుపడిప॥ గీ॥ కం
టిదృష్టి చేతగను విశ్వమెల్లను। దర్పణంబుగ్గ్లుదన్న గనును। ఆత్మతత్త్వ
మార్గమా రీతిగనవలె। నార్యదర్పణంబునందు భూప॥ చ॥ గురుకరుణా
కటాక్షమున కున్నదితుంపగు భాగ్యశాలి క్రి। చరణసరోజ రేణువులు
శంకరవిష్ణువిధాతలాదిగా। శిరమున నావహించినుతిసేయు చుండ్రిచుచు

కాంచివెంబడిఁగ । దిరుగఁగ వానికిఁ గాదులను జెప్పినసాధ్యములున్న వేన్ప్ర
పా॥ గీ॥ ఇట్టిగురునిఁ జేరకెన్ని పోకలుఁబోవ । చిత్తశుద్ధి లేదు చింత పోదు ।
మాయమాయలాఁటిమటుమాయమంత్రాల । దొలఁగిపోదునాత్మఁ దెలియ
నీకు ॥ సీ॥ కనునంటమేల్కొక గడ్డములు పెంచినబూఁచిబూఁచనిమాయఁబో
నెవెరచి । గురుసేవఁ జేయక గొట్టడై తిరిగిన చీర లేదని మాయ సిగ్గుపడునె ।
తన్ను దాఁ దెలియక తలక్రిందుగాఁబడ్డ విద్య వాదని మాయ చోద్యపడునె ।
యానందమొందక నాలుబిడ్డలవీడఁబోసకాదని మాయఁ గోసిపోనె । యం
తతాఁగాక దేహంబునాగ్రహింప । శూన్యగాఁడని యీమాయ దైన్యపడు
నె । తెలివినొందక నాహారసలమటింప । దేశగీఁడని మాయ దాదిరుగఁబడు
నె ॥ క॥ ఎన్ని విధంబులనైనను । నున్నది యున్నట్టి కన్న యోగుల సేవఁ ।
లన్నే తాఁ నెఱుఁగక పోదన్నా మాయాప్రపంచమంతయు దాన్నై ॥ క॥ ఈరీతిత
న్నుదాఁగను । కారణగురుమూర్తిఁ జేరి ఘనవినయవిధే । యారూఢిని శు
శ్రూషలు । నారయనలుపంగవలయునవి మెట్లన్నన్ ॥ గీ॥ పరమగురుఁ జే
రి ద్వాదశాబ్దములు లెస్స । నాత్మయును సంగమును స్థానమనఁగ మఱియు । ప
రగసద్భావమును నసబడిన యట్టి । నాల్గువిధముల శుశ్రూషనడుపవలయు॥
సీ॥ నాల్గుశుశ్రూషలనడకలు నేర్పర విభజింతు వినవయ్య విమలచరిత ।
యార్యాభిమతపదార్థానుకూలము సేయునది యాత్మశుశ్రూషలనడు
పవలయు । ఆపాదమస్తకాభ్యంజనాతిథ్యములననంగ శిశ్రూషలనఁగనొ
ప్పు । క్షేత్రగృహారామసీమలనరయుటల్ స్థానమఁగ శిశ్రూషలాఁడలా
యె । తాతదైవంబు తల్లియు తండ్రి కర్త । యేడుగడయును గురుఁడంచు నెం
చి భక్తిఁ జేయ సద్భావశుశ్రూషసిద్ధమిట్టు । లెఱిఁగినడుపంగవలయును గురు
నిఁ జేరి ॥ క॥ ఇటువలె సేవలు సేసే । భటునకుఁ బోధింపవలయు పరమగురుం
డా । కుటిలప్రపంచభావన । నటలన్నియుఁ దెలియ శాస్త్రసమ్మతిననఘా॥
సీ॥ ఎఱిఁగి మెఱుంగని యిబ్బంది తెల్వికై మెదురెఱుంగక యున్న మెఱుక బైట ।
నిలుచున్న చాయనుపోలి కానోపింపఁబడు కల్పితుండహంభావమునను । జి
చ్ఛక్తితో సదాశివుఁడన బడుకల్పితాజ్ఞానభావమాయాస్వరూపు । మఱి
యునాప్రకృతియూ చరణవిక్షేపమాశక్తులవ్యామోహజాడఁజూడ । తనకిం

దభావమనిపించుకొనును మొదట । బాసిరెండో శక్తి దేహాంబు ప్రకృతి ।
భావము పరాశక్తి తోడ పరమహేతు। వసగి పెంపు వహ్యేకల్పితంబు పేవాది నాథ॥

మాయావిచారఘట్టము.

కం॥ పరమేశుని యనయము నే। జోరిపోరి విశ్లేషితను మాయా ప్రమాణంబులగు ।
మాయాకారంబై దా। బోరెను మహాతత్త్వమునగ ప్రకృతి నుతా॥ గీ॥ అం
దహంకారములు మూటియందు ఘనము । తైజస భూతయహంకృతియందు
విశ్వ। కారణాఖ్యాతి మోహగుణ కల్పితాది। శక్తి తోడ్పడ వికృతి సూర్ధ్వగతియు
సంగ॥ గీ॥ మరి జగత్తున్న తత్త్వ దేహామ్ము మహత్వ మోహా। [illegible] జనాహ
మును సాత్త్విక వికృతి ర। జోగుణంబు నిచ్ఛాశక్తి తో గుణంబు। [illegible]
రణ్యగర్భం బటంచు బుధులు॥ గీ॥ మోహావికృతి [illegible]
కా। యహాము విశ్వ దేహాయరయా తత్త్వ। [illegible]
రు। [illegible] సుషుప్తి రాత్మ॥ [illegible]
బులను బీజభూతములకు బీజ। [illegible]
కర్మేంద్రియములకు [illegible]
నేంద్రియముల బీజంబు [illegible]
జంబు సమత నరాజె। యఖిల దేహేంద్రియ [illegible]
పంబులై ప్రవేశించితాన। మరి క్రియా [illegible]
ద్ధకల్పన భ్రాంతి చేప్పు ముఖ్యమయ్యె॥ నానా దేహోపాధుల। నానా [illegible]
భ్రాంతి నొంది నాకీదనుచున్। నానా భ్రమానములచే। నానా [illegible]
లాయెనారాయణుడే॥ మ॥ కలలో కీవృషబుద్ధి కల్పనల దీకారా సుగ్రాహించు
పో। కలచిదూ ప్రభుదానె నిర్మలని రాకారుండు నై యుండియున్। కలి
మిన్ లేమిని జెందుచున్ వివిధ సంకల్పాకృతిన్ బంధము। [illegible]
జాతు జాలములునై తోచున్ జగత్కారి [illegible]॥ మ॥ [illegible]
క భూషణములై గాన్పించు మార్గంబునన్। ధ్వని [illegible]
దముల భేదంబై నచందంబునన్। మనసాకార విచిత్ర [illegible]
జంబు తా। గను [illegible] కలంబు నే [illegible] మాయా [illegible] ॥ క॥

మగు బ్రహ్మమువ్యతిరిక్తము । పరికింపఁగ లేదునీదుభావములోనన్ । వెను
కెంచఁబోకుసర్వము । పరమాత్మునిగనుచుఁజూడు పాండవముఖ్యా ॥ క॥
కౌంతేయాగ్రజధీవి । శాంతికిసర్వంబుజూడ బ్రహ్మమయంబై । సం
తోషమిచ్చుమూఢుని । కెంతయుసుఖమీదుదుఃఖమిచ్చినభంగిన్ ॥ క॥
శ్రీరామపురుషులంచుం । జాలాభేదంబులెందుఁజనునెవ్వఁడైనా । బాలుఁ
డు వాఁడెయాచం । డాలాంతముబ్రహ్మమంతటనుసరిభూపా ॥ క॥ బాల
కవృద్ధస్త్రీ । జాతులునెవ్వరైనసద్గురుకృపచే । వాలాయముతెమ్మె
ఱుగక । నాలోకింపఁగఁదలచునతఁడుత్తముఁడౌ ॥ క॥ తనుమాత్రమెఱుగు
కొఱకై । తనపాత్రాపాత్రమెనఁడుఁదలపోయునొకో । తనపట్లనెవఁడుపా
పిష్ఠుఁడో తనువారక్షింపనకన్న ధర్మముగలదే ॥ క॥ నిండుకపరమాత్ముండిం
దు । లుండంగాయెఱుగలేక యోగులమనుచున్ । యెండలవానలమంచు
ల । నుండఁగమోక్షంబెటనకునుర్వీరమణా ॥ సీ॥ మౌనులై కొందరుమాట
లాడనివారు కొందరుమంత్రముల్గొణుగువారు । కొందరుతీర్థయాత్రాం
దోళిలగువారు కొందరాకలముచేగుందువారు । కొందరేపొద్దులోకుల
కేప్పువారనుచలికివానకుకొంకరఘుకువారు । తపసులై కొందరుతల్లక్రిం
దులగువారుముక్కులుకొందరుమూయువారు । నిన్నితెఱఁగులనెందరునెన్ని
పాట్లు । బద్ధసంసారమేగానిబ్రహ్మబోధ । మార్గమదిగాదుసర్వంబుమ
రచితన్ను । సద్గురుత్వంబుగాగన్న జాణయోగి ॥ క॥ నానావిధదృశ్యం
బులు । నానాయని నీతివాక్యసటనలచేతన్ । వాని దొలంగఁగ దోఁ
చిన । తానుండానేను లేనితానేనిలుచున్ ॥ గీ॥ వాసనాత్రయమానస
వశము లేక । తత్వబోధంబు తెలియంగఁదలపు లేదు । అందువాసనాత్రయ
మునుపడిచిప్పుచ్చి । పొందవలెచిత్తజయమునబోధసూపు ॥ వ॥ అందువా
సనాత్రయమనోనాశలక్షణం బెట్లంటేని ॥ క॥ లౌకికమెఱిగినపవని । పోక
లుగాఁబాదటంచుబుధసభలందున్ । లోకానుసారిగాఁజను । నాకుమతిమె
లోకవాసనాఖ్యుఁడు దెలియన్ ॥ గీ॥ చదివిచదివివాదిపదములయర్థంబు ।
యెవకియెవకికర్మవివశుఁడగుచు । వెఱ్ఱివెఱ్ఱినిష్ఠవెతనొందుటేజూడ । శాస్త్ర
వాసనంబుసర్వవిదులు ॥ గీ॥ కాయపోషణంబుగంగానదీస్నాన । మా

దిగాగగల్గునఖిలశౌచ । ములును దేహవాసనలుమూఁడును నశించు । తె
గిలినదుచుచుండుధర్మచరిత ॥ ఉ॥ కావునవాసనాత్రియముఁ గష్టకరమ్మను
నిందులోపలన్ । జీవుఁడు చెందులోఁ లతనుజన్మనగోరి తెలుయొంగెమూఁత్రిమ।
వానియెంచగారికపాశముఁ బూడటహీనజన్మమి । స్త్రీపశుకీటములివ్వియన
నెవ్వడెఱుంగునత డజ్ఞుఁడా ॥ ఉ॥ లోకములోని శాస్త్రములోపదవృత్తిగా
నంగగోరునా । పోకలుశాస్త్రముల మూఁత్రిప్రకారంబు నుదానునాత్మగా ।
జేకొనినల్పుతీర్థములుకోలము తేజపటంచువాసనల్ । ప్రకాశంబునుండువారి
లధికాములుమోక్షమునొందగాన్ప్రభా ॥ క॥ మనసేనన్వయగించుఖు । మ
ననన్యతిరిక్తమైనమాయయుగండే । మనసేసర్వసంగతి । గనఁగానామన
సజయంబుగల్గున్ప్రభలా ॥ అంత ॥ గీ॥ తనువు నెనుగగాఁనుత్తాంప్తనుసనటు
ను । దృశ్యమాగఁ మ్రొల్ల పెద్దియుబునుని । సన్నిహితాత్మ తత్వమాతితయుంబు
గగల్గు । పాండవాబ్ధిచంద్రవర్షనేంద్ర ॥ సీ॥ యాక్రంది పినుమనఃపాణం
